# హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ప్రచురణలు - 2018

## కులం - అధ్యయనం



**పురాణాలు మరోచూపు : విజయభారతి, 2015, పేజీలు. 380, వెల: 250-00**
దేవాసుర యుద్ధ గాథలలో ఇంతవరకు దేవగణాల కథలనే వింటున్న మనకు అసురగణాల కథలు కూడా వినిపించే పరిశోధనాత్మక గ్రంథం ఇది. అసుర సంస్కృతి ఎంతటి అత్యున్నత ప్రమాణాలతో ఉండేదో, వారి ఆలోచనలు జాతి వికాసానికి ఎలా దోహదం చేస్తాయో విశ్లేషించే విశేష రచన.



**ఎస్సీ ఎస్టీలపై అత్యాచారాలు పోలీసు - కోర్టులు ఎలా పనిచేస్తున్నాయి? అనువాదం : బొజ్జా తారకం 95 పేజీలు, వెల:60-00**



**ఎస్సీ ఎస్టీల నిధులు విదిలింపు - మళ్లింపు, అనువాదం : బొజ్జా తారకం, 64 పేజీలు, వెల: 50-00**
రాష్ట్ర వార్షిక ప్రణాళిక ఖర్చుకు సంబంధించిన సమాచారం ఉన్న పుస్తకమిది. ఎస్సీ, ఎస్టీ నిధుల వినియోగం చట్టం కూడా ఇందులో చేర్చబడింది. ఎస్సీ, ఎస్టీలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఈ పుస్తకం ఒక అస్త్రం.



**మహిళల హక్కులు డా. అంబేద్కర్ దృక్పథం: బి. విజయభారతి, పేజీలు.43, వెల: 50/-**
పుత్ర సంతానమూ పాతివ్రత్యమూ ఈ రెండే స్త్రీలకు సమాజంలో గౌరవాన్ని ఇస్తాయని నమ్మించిన పూర్వ వ్యవస్థపై తిరుగులేని పోరాటం చేసి స్త్రీలను హక్కుల దిశలో నడిపించిన డా. అంబేద్కర్ ప్రయత్నాలను ఈ పుస్తకంలో సవివరంగా, సాధికారికంగా చర్చించారు.




**అశుద్ధ భారత్: భాషాసింగ్, అనువాదం: సజయ, 2016, పేజీలు 240, వెల:150-00**
దేశంలో తరతరాలుగా కొనసాగుతున్న అమానవీయమైన పాకీపని విధానం గురించి, ముఖ్యంగా అందులో మగ్గిపోతున్న మనుషుల గురించి చర్చించే శక్తివంతమైన పుస్తకం ఇది. ఈ రోజుల్లో కూడా కొనసాగుతున్న తోటి మనుషుల పియ్యి పెంటలను తమ చేతులతో ఎత్తిపారబోసే పాకీ పని గురించి, దీన్నుంచి బయట పడేందుకు సాగుతున్న హక్కుల పోరాటాల గురించీ, క్రూరమైన కుల వ్యవస్థ వీరి జీవితాలను బందీ చేస్తున్న వైనం గురించీ లోతుగా చర్చించే పుస్తకం ఇది. భారతదేశపు మరో పార్శ్వాన్ని మన ముందు నిలబెట్టే ఈ పుస్తకానికి మెగసెసే అవార్డు గ్రహీత బెజవాడ విల్సన్ ముందు మాట రాశారు.



**భీమాయణం, అంటరానితనం అనుభవాలు, అంబేద్కర్ నిజజీవిత సంఘటనలు, 2012, పేజీలు: 104, వెల: 200-00**
భారతదేశంలో ఒకప్పుడు దళితుల పరిస్థితి ఎలావుండేది? అందరికీ తెలిసిన అంబేద్కర్ జీవితమే దీనికి పెద్ద ఉదాహరణ. ఆయన జీవితం, ఆలోచనలపై ఇప్పటికే అనేక పుస్తకాలు వెలువడ్డాయి. వీటి సారాంశాన్ని గోండు కళాకారులైన దుర్గాబాయి వ్యామ్, సుభాష్ వ్యామ్‌లు కలిసి అందరికీ అర్థమయ్యే బొమ్మల రూపంలో రూపొందించారు. భీంరావు అంబేద్కర్ జీవితాన్ని సచిత్రంగా పరిచయం చేయడమే ఈ పుస్తకం ప్రత్యేకత.





**నేను భంగీని, భగవాన్ దాస్, అనువాదం: జి.వి.రత్నాకర్, 2011, పేజీలు 136, వెల: 80-00**
ఎన్నో కఠోర సత్యాల్నీ, కొన్ని వేల సంవత్సరాల విషాదాన్ని సరళంగా వినిపించే చిన్న పుస్తకం ఇది. ఇందులో తన గొంతును వినిపించే 'నేను' కేవలం ఒక వ్యక్తి కాదు. చరిత్రలో సమాజపు అంచులకు నెట్టివేయబడ్డ అంటరాని వారందరికీ ప్రతినిధి.



**గులాంగిరీ, పూలే, 2003, పేజీలు 110, అనువాదం : ఏలూరి రామయ్య వెల: 70-00**
తరతరాలుగా బ్రహ్మణుల పెత్తనం కింద నలిగిపోతున్న శూద్రులను, నిమ్న కులాల వాళ్ళను వెన్నుతట్టి మేల్కొల్పాలన్న తపనతో చేసిన రచన.



**మహాత్మా జ్యోతిరావ్ పూలే సంక్షిప్త రచనలు, పూలే, 2006, పేజీలు 60, అనువాదం: హారతి వాగీశన్ వెల: 30-00**
జ్యోతిరావ్ పూలే దూరదృష్టికి, విశ్లేషణా సామర్థ్యానికీ, వాదనా పటిమకూ ఉదాహరణలు ఈ సంక్షిప్త రచనలు.



**సేద్యగాని చర్నాకోల (షేత్‌కార్యాంచ అసూడ్), జ్యోతిరావ్ పూలే, 2004, పేజీలు 72, అనువాదం: హారతి వాగీశ్, వెల: 50-00**
గతకాలపు రైతాంగపు జీవన చిత్రపటం శూద్రుల దయనీయ స్థితికి కారణమైన సంస్కృతి, రాజకీయాలతో ముడిపడి ఉన్న అనేక కారణాలను చర్చించిన పుస్తకం.



**మహాత్మా జోతిరావ్‌పూలే, ధనంజయ్ కీర్, 2004, అనువాదం: బి. విజయభారతి, పేజీలు 208, వెల: 150-00**
ఆధునిక భారత దేశంలో సామాన్య మానవునికీ, అణచి వేయబడ్డ వారికీ, పీడితులకూ, తాడితులకూ భారతీయ స్త్రీకి ఒక కొత్త యుగోదయాన్ని ప్రకటించిన మొదటి భారతీయుడు మహాత్మా జోతిరావ్ పూలే జీవిత చరిత్ర.



**అయ్యంకాళి (1863-1941) ఒక దళిత యోధుని సమరగాథ, చెందరాశేరి, 2003, పేజీలు 83, అనువాదం: అల్లం నారాయణ, వెల: 20-00**
తక్కువ కులానికి చెందిన అస్పృశ్యులను బానిసలుగా అమ్మే రోజుల్లో కేరళలో పుట్టిన దళిత యోధుని చరిత్రే ఈ పుస్తకం.



**తమిళ బౌద్ధ-దళిత ఉద్యమ నిర్మాత పండిత అయోతీదాస్, జి. ఎలోసియస్ వి. గీత, ఎస్.వి. రాజదురై, 2003, పేజీలు 48, అనువాదం: కాత్యాయని, వెల: 15-00**
తమిళనాడులో పరయాల విముక్తి పోరాటానికి నాయకత్వం వహించిన విలక్షణమైన తత్వవేత్త పండిత అయోతీదాస్ జీవితగాథ.



**పురాణాలు-కులవ్యవస్థ- 1 సత్యహరిశ్చంద్రుడు, బి. విజయభారతి, 2002, పేజీలు 36, వెల: 30-00**
పురాణాలలోని అసత్యాలను, అధర్మాలను, అన్యాయాలను బట్టబయలు చేస్తూ పురాణాలను మరో కోణంలో విశ్లేషించిన్న రచన.

1. పురాణాలు-కులవ్యవస్థ- 2 దశావతారాలు........................................ 40-00
2. పురాణాలు-కులవ్యవస్థ- 3 శట్చక్రవర్తులు,........................................ 50-00
3. పురాణాలు-కులవ్యవస్థ- 4 వ్యవస్థను కాపాడిన ............................ 150-00



**పురాణాలు కులవ్యవస్థ-5, రామాయణ మునులు; బి. విజయభారతి, 100 పేజీలు, వెల:50-00**
రామాయణకాలంలో ప్రజలకూ, మునులకూ మధ్య ఉన్న ధార్మిక సంబంధాల గురించి యోగాభ్యా నిరతి గురించీ, కొన్ని కొత్త కోణాలను ఆలోచనలను కూడా రేకెత్తిస్తుంది ఈ పుస్తకం.



**నేను హిందువునెట్లయిత?, కంచ ఐలయ్య, 2004, పేజీలు 184, వెల: 100-00**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి పయనీత పత్రికచే 'ఈ సహస్రాబ్దపు ఐదు గొప్ప పుస్తకాల్లో ఒకటి' అనే గుర్తింపును పొందిన రచన



**దేవుడి రాజకీయ తత్వం, కంచ ఐలయ్య, 2003, పేజీలు 228, అనువాదం: ప్రభాకర్ మందార వెల: 120-00**
పిహెచ్‌డి కోసం బుద్ధుడి రాజకీయతత్వంపై చేసిన పరిశోధన. ప్రాచీన భారతదేశంలో కుల, వర్గ పోరాటాలను ప్రతిబింబించే భిన్న తాత్విక దృక్పథాలకు అద్దంపట్టిన రచన.



**భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు - దళితులు, బాల్‌చంద్ర ముంగేకర్, 2004, పేజీలు 72, అనువాదం : అల్లం నారాయణ, వెల: 60-00**
ఆర్థిక సంస్కరణలు పేదలపై ముఖ్యంగా దళితులపై కలుగజేస్తున్న దుష్పరిణామాలను అర్థం చేసుకోవడంలో ఈ పుస్తకం ఉపయోగపడుతుంది.



**అంబేద్కర్ ఆలోచన దాస్యవిముక్తి కోసం మత మార్పిడి, అంబేద్కర్, 2004, పేజీలు: 60, అనువాదం: ప్రభాకర్ మందార, వెల: 50-00**
డా॥ బి.ఆర్. అంబేద్కర్ రచనలు, ప్రసంగాలు, నివేదికలు భారత సమాజ గతిలోనే కొత్త శకానికి నాంది పలికాయి. ఆయన ఆలోచనలను అందుబాటులోకి తేవడానికి హైదరాబాద్ బుక్ ట్రస్ట్, సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్. రెండూ సంయుక్తంగా "అంబేద్కర్ ఆలోచన" పేరుతో వెలువరించిన పుస్తకాలు ఇవి.



**ఇండియాలో సామాజిక పరిణామం: కె.యస్. చలం, 2015, పే. 140, వెల: 100-00**
భారతీయ సమాజం అనాది కాలం నుంచి నేటి వరకూ ఎలా పరిణామం చెందుతూ వస్తోందో సామాజిక శాస్త్రాల వెలుగులో లోతుగా అన్వేషిస్తూ ప్రొ. కె. ఎస్. చలం చేసిన అరుదైన రచన ఇది. సామాజిక పరిణామాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసే పద్ధతులేమిటో కూడా స్థూలంగా వివరిస్తూ కులమతాల ఆర్థిక, తాత్విక పునాదుల్నీ, క్రోనీ క్యాపిటలిజం వంటి సమకాలీన సామాజిక సమస్యలనూ సవివరంగా చర్చించారు రచయిత.

1. భారతదేశం - ప్రజాస్వామ్యం ........................................ 20-00
2. రాష్ట్రాలు - మైనారిటీలు ........................................ 40-00
3. భారతదేశంలో కులాలు - వాటి పుట్టుక, పనితీరు అభివృద్ధి .................. 30-00
4. భారతదేశచరిత్ర నిన్న, నేడు, రేపు ........................................ 50-00



5. ఆంగ్లేయ పాలకులు అంటరానివాళ్లు ........................................ 40-00
6. ఆధునిక భారతంలో అంటరానితనం ........................................ 50-00
7. భారతదేశంలో బౌద్ధమతం ........................................ 50-00
8. హిందువుల ఇళ్లు........................................ 50-00
9. ఏది హీనం ........................................ 15-00



**హరిజన శతకము, కుసుమ ధర్మన్న, 2003, పేజీలు : 43, వెల : 12-00**
"స్వరాజ్య ఫలాలు అందరికీ అందుతాయా లేక కొన్ని అగ్రవర్ణాలకే చెందుతాయా అన్న వేదనలోంచి వెలువడిన పుస్తకమిది.



**మాకొద్దీ నల్ల దొరతనము, కుసుమ ధర్మన్న, 2003, పేజీలు : 28, వెల : 7-00**
"చరిత్రను మరచిన వారు చరిత్రను సృష్టించలేరు" అన్న అంబేద్కర్.



**అంటబడని వాడు, అంబేద్కర్ అనుభవాలు, అంబేద్కర్, 2003, పేజీలు : 20, అనువాదం: చిట్టిబాబు వెల : 10-00**
అంటరానితనం ఎలా ఉంటుందో విదేశీయులకు వివరించడానికి అంబేద్కర్ రాసిన సంఘటనల రూపమే ఈ పుస్తకం.



**21వ శతాబ్దంలో విద్య - ఉపాధి అంబేద్కర్ దార్శనికత, రాజశేఖర్ వుండ్రు, 2005, పేజీలు : 18, అనువాదం: అల్లం నారాయణ, వెల : 5-00**
విద్యపై అంబేద్కర్‌కు ఉన్న లోతైన అవగాహనను, విద్య విషయాలలో ఆయన దార్శనికతను చక్కగా వివరించిన పుస్తకం



**దళితుడు - రాజ్యం, బొజ్జా తారకం, 2008, పేజీలు : 78, వెల : 50-00**
'రాజ్యం' స్వభావం ఎలాంటిది? ఇది ఏయే శక్తుల కనుసన్నల్లో కొనసాగుతోంది? ఈ రాజ్యంలో దళితుల స్థానం ఎక్కడ? అన్న అంశాలను వివరించే రచన.



**నేల నాగలి మూడెద్దులు, బొజ్జా తారకం, 2008, పేజీలు : 73, వెల : 50-00**
భూమి మీద దొరికే సంపద అంతా అందరూ సమానంగా పంచుకోవాలి. ఏది కూడా ఏ కొందరి చేతుల్లోనో ఇరుక్కుపోయి ఉండకూడదని, చాటిచెప్పే విశ్లేషణ.



**సారెతిప్పు...సాలుదున్ను, కంచ ఐలయ్య, బొమ్మలు: దుర్గాబాయ్ వ్యామ్, తెలుగు : చంద్రిక, 2007, జనవరి పేజీలు : 106, వెల : 140-00**
శ్రమ గౌరవ పాఠాలకు సంబంధించిన అద్భుతమైన పుస్తకం. మానవీయ విలువల పట్ల ప్రజాస్వామ్య విలువల పట్ల ఏమాత్రం నమ్మకమున్న ఏ వర్ణాల వారికైనా, ఏ వర్గాల వారికైనా ఈ పుస్తకం ఇప్పటి దాకా నెత్తురులో పాతుకుపోయి ఉన్న భావాలను చెల్లాచెదురు చేసి కనువిప్పు కలిగించగల గొప్ప సాధనం.



**జ్యోతిరావ్ ఫూలే (1829-90), రోజలిండ్ ఒ హాన్‌లన్, అనువాదం: మానేపల్లి, 1993, పేజీలు 178, వెల: 60-00**

జ్యోతిరావ్ ఫూలే గురించి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన రోజలిండ్ అనే ఆమె 1978-79లో మహారాష్ట్రలో విస్తృతంగా పర్యటించి, అనేక సంస్థల నుంచి, వ్యక్తుల నుంచి సమాచారాన్ని సేకరించి చేసిన అపూర్వ రచన ఇది.



**వేగుచుక్కలు: ఎమ్.ఎమ్. వినోదిని పేజీలు: 164, వెల : 80-00**

అన్నమయ్య, వేమన, వీరబ్రహ్మం ముగ్గురూ ఒకే ప్రాంతానికి చెందినవారు ముగ్గురి సామాజిక నేపథ్యాలు వేరు. అయినా ఆధిపత్య భావ జాలాన్ని, భాషను, వర్ణ పెత్తనాన్ని నిరసించటంలో వీరి మధ్య సారూప్యత ఉంది. దీనిని తులనాత్మకంగా అధ్యయనం చేసిన విలువైన పరిశోధనే ఈ పుస్తకం. నేటి అస్తిత్వ ఉద్యమ నేపథ్యం నుంచి కొత్త చూపుతో వీరిని దర్శింపజేసే విశేష రచన ఇది.



**అద్వితీయుడు అంబేద్కర్ స్మారకోపన్యాసాలు పేజీలు: 448, వెల : 150-00**

కుల వివక్షను తుదముట్టించి భారత సమాజంలో ఒక నూతన సామాజిక విప్లవాన్ని తీసుకువచ్చిన అంబేద్కర్ ఆలోచనలపై కొత్త వెలుగులు ప్రసరింపజేసే సంకలనం ఇది. డా॥ బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ 1986-2013 మధ్య ఏటా నిర్వహించిన స్మారకోపన్యాసాలన్నింటినీ గుది గుచ్చి ఈ సంకలనాన్ని వెలువరించారు. గోపాల్ గురు, హరగోపాల్ వంటి ప్రముఖుల ఉపన్యాస వ్యాసాలు ఇందులో ఉన్నాయి.

1. అంటరాని తనం, పెరియార్ రామస్వామి.......................................వెల : 10-00
2. వ్యక్తిత్వాన్ని గౌరవించే పెళ్ళిళ్ళు, పెరియార్ రామస్వామి ....................వెల: 30-00
3. శూద్రవర్ణం ఎలా పుట్టింది, ఆర్.యస్. శర్మ.............................. వెల : 150-00
4. మనతత్వం, కంచ ఐలయ్య.............................................. ....వెల : 30-00
5. కులనిర్మూలన, అంబేద్కర్................................................ వెల : 60-00
6. శూద్రులు - ఆర్యులు, అంబేద్కర్ ....................................... వెల : 40-00
7. రాముని కృష్ణుని రహస్యాలు, అంబేద్కర్..................................... వెల: 40-00
8. కుల నిర్మూలన మార్క్సిస్టు దృక్పథం, కంచ ఐలయ్య ..........................వెల: 7-00
9. కులం - వర్గం, బొజ్జా తారకం ............................................. వెల: 70-00
10. మాకొద్దీ చండాలం, గీతా రామస్వామి, విమల ..............................వెల: 15-00

## నవల కథలు



**జయకాంతన్ కథలు: అనువాదం: జిల్లేళ్ళ బాలాజీ, 2017, పేజీలు 220, వెల :150-00**

మానవ సంబంధాలలోని లోతుపాతుల్ని స్పృశిస్తూ, విభిన్న కోణాల్ని మనకళ్ల ముందు ఆవిష్కరించటంలో మేటి అయిన జయకాంతన్ కథలు...





**ఒకతల్లి: మహాశ్వేతాదేవి, అనువాదం: సూరంపూడి సీతారాం, 2017, పేజీలు 144, వెల: 150-00**

ఇది ఆ ఒక్క తల్లి కథకాదు. ఈనాడు సమాజంలో కొత్తతరం, యువజనం, స్వాతంత్ర్యానంతరం పుట్టిన తరం, ఇలా యెందుకు మారిపోతున్నారో తెలియక దు:ఖానికి గురవుతున్న అనేక మంది తల్లుల కథ - అందరితల్లుల కథ కూడా.



**మరల సేద్యానికి: శివరామకారంత్, అనువాదం తిరుమల రామచంద్ర, పేజీలు 336, రూ.120**

విఖ్యాత కన్నడ రచయిత శివరామకారంత్ ఐదు దశాబ్దాల క్రితం రాసిన ఈ నవల కాలానికి అతీతమైనది గతించిపోతున్న భారతీయ సమాజ మూలాలను మన ముందుంచి, దేశ భవిష్యత్తుకొక గమ్యాన్ని, పర్యావరణ, ప్రకృతి పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన సాధించడం అవసరమని చెప్తుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యవసాయం దండగనే అభిప్రాయాన్ని వ్యాపింపచేస్తున్న తరుణంలో ఈ నవల ప్రాముఖ్యత మరింత పెరిగింది.



**వనవాసి, బిభూతి భూషన్ బంధోపాధ్యాయ, తెలుగు అనువాదం: సూరంపూడి సీతారాం, 2009, పేజీలు 278, వెల: 200-00**

పథేర్ పాంచాలి రచయిత అంతరించిపోతున్న అరణ్యాల గురించి మనసుకు హత్తుకునేలా రాసిన మరో ప్రఖ్యాత నవల “అరణ్యత”కు తెలుగు అనువాదమిది.



**పథేర్ పాంచాలి, బిభూతి భూషన్ బంధోపాధ్యాయ, అనువాదం: మద్దిపట్ల సూరి, 2008, పేజీలు 258, వెల: 100-00**

భారతీయ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప రచన. రచయిత బిభూతి భూషన్ బంధోపాధ్యాయకు అపార కీర్తిని, దీన్ని చలన చిత్రంగా మలిచిన సత్యజిత్‌రేకు అంతర్జాతీయ ఖ్యాతినీ అర్జించిపెట్టిన బెంగాలీ నవల.



**అపరాజితుడు, బిభూతి భూషన్ బందోపాధ్యాయ, 2012, అనువాదం: కాత్యాయని, పేజీలు 200, వెల.150/-**

సత్యజిత్‌రే అపూర్వ చిత్ర త్రయానికి నవలా మాతృక. బిభూతి భూషన్ 'పథేర్ పాంచాలి'కి రెండవ భాగంగా వచ్చిన నవల ఇది. ప్రకృతిలోని నిరంతరత్వాన్నీ, జీవన కాంక్షనూ, సౌందర్యాన్నీ మనిషి జీవితంలోనికి అనువదించుకునే అద్భుతమైన కళను మనకు నేర్పిస్తాడు. ఈ అపరాజితుడు అపూ. ఎనభై ఏళ్ల కిందటే పర్యావరణ విధ్వంసం పట్ల, విచ్ఛిన్నమవుతున్న మానవ సంబంధాల పట్ల ఆందోళనను అపురూపంగా రికార్డు చేసింది.



**చంద్రగిరి శిఖరం, బిభూతిభూషణ్ బందోపాధ్యాయ, 2010, పేజీలు 106, అనువాదం: కాత్యాయని, వెల: 80-00**

“పథేర్ పాంచాలి”, “వనవాసి” నవలల ద్వారా అశేష తెలుగు పాఠకులను ఆకట్టుకున్న బిభూతిభూషణ్ బందోపాధ్యాయ కలం నుంచి జాలువారిన మరో విలక్షణ నవల ఇది. ఆఫ్రికన్ అరణ్యాల్లోని ప్రమాదభరిత వాతావరణాన్నీ, ప్రకృతి సౌందర్యాన్నీ కళ్ళకు కట్టే రచన.



**సూర్యుడి ఏడో గుర్రం, ధర్మవీర్ భారతి, తెలుగు అనువాదం: వేమూరి ఆంజనేయ శర్మ, 2009, పేజీలు 115, వెల: 50-00**

శ్యాంబెనగల్ చేతుల్లో "సూరజ్‌కా సాత్వాఘోడా" చలనచిత్రంగా రూపుదిద్దుకున్న నవలకు తెలుగు అనువాదమిది.



**రాముడుండాడు రాజ్జిముండాది; కేశవరెడ్డి, 2010, పేజీలు 125, వెల: 80-00**

ఇంత విశాలమైన దేశంలో ఎక్కడైనా, ఏ పనైనా దొరకకపోతుందా అని గ్రామాల నుంచి వలసపోయే కులవృత్తుల వారి జీవితాలను చిత్రించిన నవల. ముఖ్యంగా చిత్తూరు ప్రాంతంలో 'రాముడుండాడు రాజ్యముండాది' అన్న భరోసాతో ఎంతోమంది, వృత్తి కార్మికులు వలస బాట పడుతుంటారు. అలాంటివారి కష్టాలనూ, కన్నీళ్ళనూ ఇందులో హృద్యంగా చిత్రించారు.



**సిటీ బ్యూటిఫుల్, కేశవరెడ్డి, 2011, పేజీలు 125, వెల: 80-00**

దేవీదాస్ అనబడే ఓ యువ మెడికో రెండ్రోజుల అంతస్సంఘర్షణను అత్యంత ప్రతిభావంతంగా చిత్రించిన నవల. డాక్టర్ కేశవరెడ్డి గారి అసలు సిసలు రచనా బలాన్నీ, ఆయనలోని నిర్భీతినీ పారదర్శకంగా చూపే రచన. ఇందులో కథ లేదు. అద్భుత కథనం వుంది. సాధారణ పాఠకులను కూడా ఆకట్టుకునే అసాధారణ కథనం దీని ప్రత్యేకత.



**స్మశానం దున్నేరు, కేశవరెడ్డి, 2011, పేజీలు 160, వెల : 80-00**

దాదాపు మూడు దశాబ్దాల కిందట డా. కేశవరెడ్డి రాసిన నవల 'స్మశానం దున్నేరు'. రచయితగా ఆయన తొలిరోజుల్లో రాసిన నవల ఇది. ఒకనాటి హరిజన వాడలోని వారి దుర్భరమైన హరిజనుల జీవితం దర్శనమిస్తుంది. వారిలోని అంతర్గత వైరుధ్యాలు ఎంత తీవ్రమైనవో తెలుస్తాయి. అగ్రకులాల వారి పెత్తందారీతనం, దౌర్జన్యం కింద అణగారిపోతూ కూడా నోరు మెదపని వారి బతుకు తీరులోని దైన్యం కళ్ళకు కడుతుంది. తన ప్రయోజనాలకు అడ్డువస్తే నమ్మినబంట్లను కూడా జైలు పాల్జేసే భూస్వామి పోకడలు అవగతమవుతాయి. భూస్వామ్య పెత్తందారీతనం ఎంతటి భయానకమైనదో, అమానవీయమైనదో ఈ నవల ద్వారా ప్రతీకాత్మకంగా చెబుతారు రచయిత.



**తొలి ఉపాధ్యాయుడు, చింగీజ్ ఐత్‌మాతోవ్, అనువాదం: ఉప్పల లక్ష్మణరావు, 2008, పేజీలు 106, వెల: 80-00**

ఓ యువ ఉపాధ్యాయుడు సోవియట్ రష్యాలోని మారుమూల కిర్గిజ్ గ్రామంలో తొట్టతొలి పాఠశాలను స్థాపించి నవసమాజ నిర్మాణం కోసం పడ్డ తపనను, ఆ క్రమంలో అతనికి ఎదురైన సవాళ్ళను హృద్యంగా చిత్రించిన నవల ఇది.



**తల్లి భూదేవి, చింగీజ్ ఐత్‌మాతోవ్, తెలుగు: ఉప్పల లక్ష్మణరావు, 2008, పేజీలు 187, వెల: 75-00**

వ్యవసాయ కుటుంబానికి చెందిన వృద్ధ మహిళ తొల్గొనాయ్ రెండో ప్రపంచ యుద్ధంలో తన భర్తనూ, ముగ్గురు కొడుకులనూ పోగొట్టుకుంటుంది. మిగిలిన ఒకే ఒక్క గర్భవతి అయిన కోడలు సైతం కాన్పు కష్టమై మరణించడంతో కొత్తగా



లోకంలోకి వచ్చిన బిడ్డకు జీవితాన్నీ, లోకాన్నీ పరిచయంచేసే బాధ్యత ఆమెమీదే పడుతుంది. హృదయాలను కదిలించే ఆ తల్లి అనుభవాలసారమే ఈ అద్భుత నవల.



**జమీల్యా, రచన: చింగీజ్ ఐత్‌మాతొవ్, తెలుగు అనువాదం: ఉప్పల లక్ష్మణరావు, 2008, పేజీలు 96, వెల: 40-00**

వివరణ: ప్రపంచంలో బహు సుందరమైన ప్రేమకథల్లో ఒకటిగా గణుతికెక్కిన రచన. ఎన్నో ప్రపంచ భాషల్లోకి అనువాదమైంది. రాజకీయ, సామాజిక విప్లవోద్యమ సందర్భంలో ఓ స్త్రీ జీవితం సంప్రదాయాన్ని కాదంటూ కొత్త మలుపులు తిరగటం ఈ రచన విశిష్టత.



**ఎగిరే క్లాస్‌రూమ్, రచన: ఎరిక్ కాస్ట్‌నర్, తెలుగు అనువాదం: బి.వి. సింగరాచార్య, 2008, పేజీలు 162, వెల: 70-00**

ఈ నవలలో పిల్లల ఉపాధ్యాయుల అనుభవాలు, అనుభూతులు హృదయానికి హత్తుకునేలా చిత్రించబడ్డాయి. నాజీల నుంచి అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్న రోజుల్లో కాస్టనర్ పిల్లల కోసం ఈ రచన చేయటం విశేషం.



**పంచమం, చిలుకూరి దేవపుత్ర, పేజీలు 275, వెల: 100-00**

ఆటా నవలల పోటీలలో బహుమతి పొంది, ఆంధ్ర యూనివర్సిటీ ఎం.ఎ. సిలబస్‌లో చోటు సంపాదించుకున్న తొలి దళిత నవల.



**ఇస్మత్ చుగ్తాయ్ కథలు, అనువాదం: పి.సత్యవతి, 2012, పేజీలు 184, వెల: రూ.100/-**

ఆధునిక ఉర్దూ సాహిత్య పరిణామంలో ఇస్మత్ చుగ్తాయ్ పాత్ర విశిష్టమైనది. స్వతంత్ర ఆలోచనా ధోరణితో ఛాందసాన్ని దునుమాడుతూ, సాహసం, ధిక్కారం అనే రెండు అస్త్రాలతో సాహిత్యంలోనూ, సమాజంలోనూ కూడా విప్లవం తెచ్చిన అభివ్యక్తి ఆమెది. ప్రేమ్‌చంద్ ప్రారంభించిన అభ్యుదయ రచయితల సంఘంలో కొంతకాలం పనిచేసిన ఆమె సంప్రదాయాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు జెండా ఎగరేసి నిర్భీతిగా నిలబడింది.



**రేపటి కల, రిచర్డ్ రైట్, 2004 అనువాదం: కాత్యాయని, పేజీలు 179, వెల: 50-00**

20వ శతాబ్దపు ప్రథమార్థంలో అమెరికాలోని నల్లజాతి ప్రజల జీవన పరిస్థితుల్ని చిత్రిస్తూ రిచర్డ్ రైట్ రాసుకున్న తన ఆత్మకథ "బ్లాక్ బాయ్"కి సంక్షిప్త తెలుగు రూపం ఈ పుస్తకం.



**గెట్ పబ్లిష్డ్, మహ్మద్ ఖదీర్‌బాబు, 2010 పేజీలు: 40, వెల: 20-00**

టెర్రరిస్టులతో సంబంధాల పేరుతో సగటు ముస్లిం కుటుంబాలపై నిరాటంకంగా సాగిపోతున్న పోలీసు హింసనూ, అమాయక జీవితాల్లో అది మిగులుస్తున్న విలయాన్నీ అనూహ్యమైన కథా సంవిధానంతో ఆర్తిగా మన కళ్లముందు ఆవిష్కరించే పెద్ద కథ ఇది. కనీస హక్కులను కూడా కాలరాస్తూ మన మధ్యనే ఇంతటి కర్కశత్వం రాజ్యమేలుతున్నా మధ్యతరగతి మనుసుల్లోనూ, ప్రసార మాధ్యమాల్లోనూ పేరుకుపోతున్న ఉదాసీనతను ఏకకాలంలో భిన్నకోణాల్లో ఎత్తిచూపే మానవీయ రచన.



**సంగతి, భామ, 2005 అనువాదం: సుభద్ర, పేజీలు 82, వెల: 25-00**

మగాధిపత్య సమాజంలో అణచివేయబడ్డ ఆడవాళ్ల, అందులోనూ అట్టడుగున నలిగే దళిత మహిళల జీవితాలను అందులోని కష్టాలు, కన్నీళ్లు, ఉల్లాసాలు, ఉద్వేగాలను వారి అస్థిత్వ పోరాటాలు, మానసిక సంఘర్షణలను, అద్దంలా ప్రతిబింబించే పుస్తకం.



**స్పార్టకస్, హోవర్డ్ ఫాస్ట్, 2000 అనువాదం: ఆకెళ్ళ క్రిష్ణమూర్తి, పేజీలు 194, వెల: 120-00**

బానిస వ్యవస్థ నిజరూపాన్ని కళ్ళకు కట్టినట్టు చూపే నవల స్పార్టకస్.



**ఏడుతరాలు, ఎలెక్స్ హేలీ, 1980, అనువాదం: సహవాసి పేజీలు 194, వెల: 150-00**

ప్రపంచ వ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన "రూట్స్ నవలకు సంక్షిప్త అనువాదమే ఈ పుస్తకం.



**ఉపకథలు, ప్రళయన్, 2003, అనువాదం: ఎ.జి. యతిరాజులు, పేజీలు 43, వెల: 10-00**

తరతరాల నుండి ఉన్న కుటిల కుల వ్యవస్థను తమ తమ దోపిడీలను కాపాడుకోవడానికి వక్రీకరించబడ్డ పురాణేతిహాసాలను మరో కోణంలో చూపుతుంది ఈ పుస్తకం.



**కథలగూడు, దేవులపల్లి కృష్ణమూర్తి, 2012, పేజీలు 122, వెల: 60-00**

ఈయన కథలకి ఓ విశేషం, ప్రత్యేకతా వున్నాయి. సినిమాలో, ఒకనాడొచ్చిన ఇటాలియన్ నియోరియలిస్టిక్ చరిత్రో కత్తిరించిన ఓ కేన్వాసు మన ముందుంది చూద్దాం రండి.



**పంచతంత్రం, బొజ్జా తారకం, 2012, పేజీలు 289, వెల: 200-00**

తెలుగు దళిత సాహిత్యంలో, 'పంచతంత్రం' ఒక ప్రత్యేకమైన స్థానాన్ని స్థాపిస్తుంది. తొలిదశ దళిత ఉద్యమ చరిత్ర కథాంశంగా నవలలు ఇంతవరకు రాలేదు. వామపక్ష ఉద్యమాలకు వెలుపల గాంధేయవాదాన్ని వదిలించుకుంటూ స్వాతంత్ర్యంగా నడిపించిన దళిత ఉద్యమ చరిత్రని విశ్లేషిస్తూ నవలలు రాలేదు. తొలిదశ అంబేడ్కర్ ప్రభావిత ఉద్యమ చరిత్రను చిత్రించిన నవలగా 'పంచతంత్రం' గుర్తుండిపోతుంది. (సత్యనారాయణ)



**ఘంటారావం, విక్టర్ హ్యూగో, 2011, పేజీలు 188, అనువాదం: సూరంపూడి సీతారాం, వెల: 100-00**

దాదాపు 180 సంవత్సరాల క్రిందట వెలువడిన సుప్రసిద్ధ నవల "ది హంచ్ బాక్ ఆఫ్ నోత్ర్ దామ్"కు సంక్షిప్తానువాదమిది. ప్రపంచంలోని అన్ని ప్రధాన భాషల్లోకి తర్జుమా అయిన ఈ నవల ఆధారంగా ఎన్నో చలన చిత్రాలు, ఏనిమేషన్ ఫిల్మ్‌లు, సంగీత రూపకాలు నిర్మించబడ్డాయి. ప్రేమ, నమ్మకద్రోహం, హింస ఫార్ములాతో ఉత్కంఠభరితంగా సాగే ఈ నవల ఇప్పటికీ ఎందరో రచయితలకు ప్రేరణనిస్తూ, అశేష పాఠకులను ఆకట్టుకుంటోంది.



1. **ఖైదీ నెం 174517, ప్రీమొలెవి ........................................ వెల: 25-00**
2. **రుదాలి, మహాశ్వేతాదేవి ........................................ వెల: 45-00**
3. **కరుకు, భామ ........................................ వెల: 30-00**
4. **ఎదురీత, కిశోర్ శాంతాబాయి కాళే ........................................ వెల: 30-00**
5. **నాదిరా, సారా అబుబకర్ ........................................ వెల: 30-00**
6. **బతుకంత, దేవనూరి మహాదేవ ........................................ వెల: 7-00**
7. **బషీర్ కథలు, వైక్కం మొహమ్మద్ బషీర్ ........................................ వెల: 100-00**
8. **ఏనుగంత తండ్రికన్న యేకులబుట్టంత తల్లినయం: గోగు శ్యామల ........ వెల: 80-00**

## జీవిత చరిత్ర - పరిచయాలు



**నేను, ఫూలన్ దేవిని: భారతీయ బందిపోటు రాణి స్వీయ చరిత్ర మేరీ-థెరెస్ క్యునీ, పాల్ రాంబలి, అనువాదం: నవత, 2017, పేజీలు 308, వెల: 275**

ఒక స్త్రీ బందిపోటుగా ఎలా రూపాంతరం చెందింది అనే అంశానికి సంబంధించిన అసాధారణ జీవిత చిత్రణని పుస్తక రూపంలో మీ ముందుంచుతున్నాం. ఇందులో ఫూలన్‌దేవి జీవితంతో పాటు వర్తమాన భారతదేశపు స్థితిగతులు ఎలా వున్నాయి? భారతదేశం తన గ్రామాల్లో తను ఎలాంటి బతుకును గడుపుతోంది? పోలీసు, న్యాయ, కార్యనిర్వాహక, శాసనసభ తదితర రాజ్య వ్యవస్థలు ఏ విధంగా విఫలమవుతున్నాయి. మొదలైన అంశాల విశ్లేషణ వుంది.



**మనకు తెలియని యం.ఎస్: దేవదాసీ పుత్రిక నుంచి సంగీత సామ్రాజ్ఞి వరకు, టి.జె.ఎస్. జార్జ్, అనువాదం: ఓల్గా, 2017, పేజీలు 240, వెల : 150-00**

కేవలం ఆమె జీవిత కథను మాత్రమే చెప్పలేదు. కర్ణాటక సంగీత భౌగోళికసామాజిక, రాజకీయ స్వరూప స్వభావాల సారాంశంలో యం.ఎస్ యెక్కడ నిలబడి ప్రకాశిస్తున్నదో, ఆ స్థానమూ ఆ ప్రకాశమూ యెలా సాధ్యమయ్యాయో విశ్లేషించి, వివరించి, పోల్చి చెప్పారు. కర్ణాటక సంగీతపు లోతుపాతులను కూడా. పుస్తకం తెలియజెబుతుంది.



**ఓడిగెలిచిన మనిషి: ఒక స్కిజోఫ్రీనిక్ ఆత్మకథ: మల్లారెడ్డి, 2016, పేజీలు148, వెల : 120-00**

ఇదో అసాధారణమైన ఆత్మకథ, స్కిజోఫ్రీనియా వంటి తీవ్రమైన మానసిక వ్యాధికి గురై, దాంతో ఎంతో కాలం వేదన, సంఘర్షణ అనుభవించి- చివరికి విజయవంతంగా దాన్నుంచి బయటపడిన వ్యక్తి చెప్పిన నిజ జీవిత కథ ఇది. మానసిక వ్యాధులు సర్వసాధారణమే ఆయినా నేటికీ మన సమాజంలో వీటిపట్ల చిన్నచూపు, హేళన కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించి- వ్యాధిగ్రస్తులకూ, వారి కుటుంబాలకే కాదు, మొత్తం సమాజానికే ఒక సందేశాత్మక మార్గం చూపాలన్న ఆర్తితో రాసిన అరుదైన రచన ఇది.



**చరిత్ర మార్చిన మనిషి: ఆది రుద్రాంధ్ర మహోద్యమంలో బొజ్జా అప్పలస్వామి: బొజ్జా తారకం, 2016, పేజీలు 272, వెల : 200-00**

అంబేద్కర్ స్థాపించిన షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ తరపున 1952లో తూర్పు గోదావరి జిల్లా అమలాపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో, ఆనాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం శాసనసభకు ఎన్నికైన ఏకైక శాసనసభ్యులు బొజ్జా అప్పలస్వామి. తొలితరం దళిత ఉద్యమనాయకుడైన ఆయన అంబేద్కర్ పిలుపునందుకుని హిందూ సమాజపు నిర్మితిపైనా, సామాజిక దురాచారాలపైనా అలుపెరగని పోరాటం సాగించారు. స్ఫూర్తిమంతమైన ఆయన జీవిత చరిత్రను భావితరాలకు చెప్పటం చాలా అవసరమని భావించి, ఆయన కుమారుడు, ప్రముఖ న్యాయవాది, బహుముఖ ప్రజ్ఞాశీలి అయిన బొజ్జా తారకం రాసిన పుస్తకం ఇది.

**నేను కమ్యూనిస్టుని- అతిసాధారణుడు సీకే జ్ఞాపకాలు : 2015, పేజీలు, 86, వెల: 100-00**



సి.కె. నారాయణరెడ్డి (1925-2013) నిశ్శబ్దంగా పనిచేసుకుంటూపోయే గొప్ప పనిమంతుడు. స్వాతంత్ర్య సమరయోధుడు. తలకెత్తుకున్న విలువలను తనువు చాలించేదాకా నిలబెట్టుకున్న కమ్యూనిస్టు. హైదరాబాద్ బుక్ ట్రస్ట్ వ్యవస్థాపకుల్లో ఒకరు. అతిసాధారణంగా కనిపిస్తూనే గొప్ప మార్పుకోసం జీవితపర్యంతం శ్రమించిన మానవతామూర్తి. ఆయన సంక్షిప్త జీవిత చరిత్రే ఈ పుస్తకం.

**జీనాహైతో మర్‌నా సీఖో: జార్జిరెడ్డి జీవన రేఖలు: కాత్యాయని,2016, పేజీలు:110, వెల:. 100**



కేవలం పాతిక సంవత్సరాలు మాత్రమే జీవించి, ఎప్పుడో నలభైమూడేళ్ల క్రితమే హత్యకు గురైనా - నేటికీ జార్జిరెడ్డి పేరు వినగానే ఎంతో మంది గుండెల్లో పోరాట స్ఫూర్తి వెల్లివిరుస్తుంది. ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జార్జి, అతని సహచారులు సాగించిన పోరాటం తెలుగునాట విప్లవ ప్రజాస్వామిక ఉద్యమాలను కొత్త ఊపిరులూదింది. సునిసితమైన మేధ, సమాజాన్ని మార్చాలన్న తపన, ఆర్ద్రమైన హృదయం, అంతులేని సాహసం-వీటిన్నింటి కలబోత అయిన జార్జిరెడ్డి విలక్షణ వ్యక్తిత్వాన్ని పాఠకుల ముందు ఆవిష్కరించే ప్రయత్నమే ఈ పుస్తకం.

**నల్లజాతి నిప్పుకణిక: సొజర్నర్ ట్రూత్ జీవితం : రమాదేవి చేలూరు, 2015, పేజీలు:136, వెల: 100-00**



అసలే నల్లజాతి. ఆపై మహిళ. దానికితోడు బానిస వ్యవస్థలో బతుకు బండలైపోతోంది. ఇన్ని రకాల వివక్షలను పంటి బిగువున అనుభవిస్తూనే వాటిని అసాధారణంగా ఎదుర్కొని ప్రపంచానికి కొత్త వెలుతురు పంచిన విఖ్యాత నల్లజాతి మహిళ సొజర్నర్ ట్రూత్ జీవిత కథే ఈ పుస్తకం. కళ్లు చెమర్చే మానవీయ అనుభవాలు, స్ఫూర్తిని రేపే ఉద్యమ సందర్భాలు ప్రతి పేజీలో మనల్ని పలకరించే అరుదైన పుస్తకం ఇది.

**ఒక హిజ్రా ఆత్మ కథ: రేవతి, అనువాదం: పి. సత్యవతి పేజీలు: 156, 150-00**





మొదటిసారిగా ఒక హిజ్రా తన స్వీయకథను అక్షరబద్ధం చేసిన అపూర్వ సందర్భం ఇది. ఇందులో రేవతి తనపై జరిగిన హింసనూ దౌర్జన్యాన్నీ ఒక్కొక్కటిగా చెబుతూ వుంటే పాఠకులు ఒక దిగ్భ్రమకు, అపరాధ భావానికి మధ్య ఊగిసలాడుతూ వుంటారు. ఇంగ్లీషులో Truth About me పేరుతో పెంగ్విన్ సంస్థ ప్రచురించిన పుస్తకానికి తెలుగు అనువాదం ఇది.

**మా నాయన బాలయ్య, వై.బి.సత్యనారాయణ, అనువాదం: పి.సత్యవతి, పేజీలు:184 వెల: 150-00**



స్వాతంత్ర్యానికి ముందూ, ఆతరువాతా కుడా ఈ దేశంలో ఒక దళితుని మనుగడ ఎట్లా వుందో, చాలా శక్తివంతంగా పదునుగా చెప్పిన పుస్తకం ఇది... దళిత సాహిత్యం ఊపందుకుంటున్న ప్రస్తుత సమయంలో తెలంగాణాలోని దళిత మాదిగ కుల అనుభవాలను నమోదు చేసిన ఈ రచనకు అత్యంత ప్రధాన్యత వున్నది.

**నా పొగరు మిమ్మల్ని గాయపరచిందా? అయితే సంతోషం! అనువాదం : ఎం.ఎఫ్. గోపీనాథ్, 190 పేజీలు, వెల:100-00**



అంటరాని కులంలో పుట్టి, అడుగడుగునా కులాల ముళ్ల కంచెలను ఎదిరించుకుంటూ, ఛేదించుకుంటూ భారతదేశపు తొలి దళిత కార్డియాలజిస్టుగా, పేరున్న వైద్యుడిగా ఎదిగిన డా. ఎం.ఎఫ్. గోపీనాథ్ అనుభవాల సమాహారం ఈ పుస్తకం. తనకు ఊహ తెలిసినప్పటి నుండీ - నిరంతరం తనను కులం పేరుతో అవమానపరిచే, గాయపరిచే ఈ సమాజంలో ఓ దళితుడి తీవ్రమైన తిరుగుబాటు గొంతు ఈ పుస్తకం. గోపీనాథ్ తన అనుభవాలను వివరించే తీరులోని నిజాయితీ, ధైర్యం మనల్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేయటమే కాదు, కులంపై పోరాటంలో కొత్త చర్యలనూ, కొత్త కోణాలను కూడా ఆవిష్కరిస్తాయి.

**నిర్జన వారధి, కొండపల్లి కోటేశ్వరమ్మ 2012, పేజీలు:179, వెల:150-00**



మూడు ఉద్యమాల వారధి. మూడు ఉద్యమాలలోని స్త్రీల పోరాట పటిమకు, వేదనకు కూడ ప్రతినిధి. మూర్తీభవించిన ఉద్యమ రూపం. ఆమె జీవితం చదువుతుంటే ఒక వ్యక్తి జీవితంలో ఇంత దుఃఖం ఉంటుందా అని మనసు ఆర్ద్రమవుతుంది. ఆ దుఃఖం ఎంత వ్యక్తిగతమో అంత సామాజికం, రాజకీయం.

**ఇంట్లో ప్రేమ్‌చంద్, శివరాణీదేవి ప్రేమ్‌చంద్, అనువాదం: ఆర్. శాంతసుందరి, 2012, పేజీలు 274, వెల: 120/-**



భార్య భర్తల మధ్య గాఢంగా అల్లుకోవాల్సిన ప్రజాస్వామిక సంబంధాలను ఈ క్రమంలోనే ఆయన గుర్తించి గౌరవించాడనేందుకు శివరాణీదేవి - ప్రేమ్‌చంద్‌ల సంభాషణలే రుజువు. ఈ సంభాషణ తరుచూ పాత వాసనలు వేయడం, సంప్రదాయ, దైవిక శక్తుల ప్రస్తావనతోనే ప్రేమ్‌చంద్ సైతం తన వాదనను నెగ్గించుకోవడం చూస్తాం. గ్రామీణ భూస్వామ్య వ్యవస్థ నుంచి విముక్తి కోసం పోరాడుతున్న రైతాంగంతో ఉండి రచనలు చేసినవాడు కాబట్టి, చివరి వరకు ప్రేమ్‌చంద్‌లో సంప్రదాయ భావనలు నిలచే ఉన్నాయి. (ఆంధ్రజ్యోతిలో)



**భండారు అచ్చమాంబ సచ్చరిత్ర, కొండవీటి సత్యవతి, 2012, పేజీలు 100, వెల:50-00**

తెలుగులో తొలి కథ రాసి, తొలిసారి స్త్రీల చరిత్రను స్త్రీవాద దృక్పథంతో దండగుచ్చిన విశిష్ట వ్యక్తి భండారు అచ్చమాంబ. అయినా తెలుగు సాహిత్యంలో చిరకాలంగా ఆమె విమర్శకుల విస్మరణకు గురవుతోంది. స్త్రీల కోసం సంఘాలు నిర్మించటంలో ముందున్న అచ్చమాంబ వివిధ రంగాల్లో ప్రసిద్ధులైన భారత స్త్రీల చరిత్రలను వివిధ భాషల నుంచి సేకరించి 1903 లోనే "అబలా స్వచ్చరిత్ర మాల" పేరుతో ప్రచురించింది. ఆమె జీవిత చరిత్రను తొలిగా, సమగ్రంగా ఆవిష్కరించే విలువైన ప్రచురణ.



**వీరనారి ఝాన్సీ ఝల్‌కారీబాయి, మోహన్‌దాస్ నైమిశ్‌రాయ్, 2012, అనువాదం: జి.వి.రత్నాకర్, పేజీలు 28, వెల: 30-00**

ఝాన్సీకి చెందిన ఝల్‌కారీబాయి ఒక దళిత వీరవనిత. గత అనేక శతాబ్దాలుగా బుందేల్‌ఖండ్ (ఉత్తర ప్రదేశ్)లో ప్రజలు ఆమె గురించి కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. కానీ ఆమె పేరు ఇంత వరకు చరిత్ర పుటల్లో మాత్రం స్థానం సంపాదించుకో లేకపోయింది. ఆమె చరిత్రను దళిత రచయితలే అతి కష్టంమీద కాపాడుకుంటూ వస్తున్నారు.



**సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి, కాత్యాయని, 2010 పేజీలు: 76, అనువాదం: కాత్యాయని వెల: 60-00**

ఆధునిక భారతదేశంలో మొట్టమొదటిసారిగా బ్రాహ్మణీయ కులతత్వ సంస్కృతి, మత వ్యవస్థలపై యుద్ధాన్ని ప్రకటించిన వ్యక్తులు జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రీబాయి. వీరిద్దరూ కలిసి సమగ్రమైన కుల వ్యతిరేక సిద్ధాంతానికి రూపకల్పన చేసి, గొప్ప ప్రజా ఉద్యమాలతో దాన్ని ఆచరణలోకి తెచ్చారు. స్త్రీలు, శూద్రులు, అతిశూద్రులు, ముస్లింలు, ఆదివాసులు వంటి పీడిత సమూహాల ప్రజలందరినీ ఒక్కతాటి మీదకు తెచ్చేందుకు 'సత్యశోధక సమాజ'మనే సామాజికోద్యమ సంస్థను వీరు నిర్వహించారు. విద్యకు వెలియైన ప్రజలకోసం విద్యాలయాలను నిర్మించారు. విద్యను పీడితుల చేతి ఆయుధంగా మలిచారు. ఆ విశేషాలన్నిటినీ ఈ పుస్తకం వివరిస్తుంది.



**బెంగుళూరు నాగరత్నమ్మ, శ్రీరాం.వి, 2010, పేజీలు 145, అనువాదం: టి. పద్మిని, వెల: 100-00**

బెంగుళూరు నాగరత్నమ్మ(1878-1952) ఒక దేవదాసి. అసాధారణ స్త్రీ మూర్తి. చిన్నతనంలోనే సంగీత, సాహిత్య, నృత్యకళల్లో నైపుణ్యం సాధించింది. స్త్రీలు రాగం, తానం, పల్లవి పాడకూడదనే నిబంధనను ధిక్కరించి పాడింది. ముద్దు పళని "రాధికా సాంత్వనము" ప్రచురించి పురుషాధిక్యతను ఎదిరించింది. తిరువయ్యారులో త్యాగరాజు సమాధిని పునరుద్ధరించి ఆలయం నిర్మించింది. దేవదాసీ హక్కుల కోసం పోరాడింది. మహత్తరమైన ఆమె వ్యక్తిత్వ జీవిత చిత్రణే ఈ పుస్తకం.





**ముహమ్మద్ ప్రవక్త జీవితం, క్యారెన్ ఆర్మ్‌స్ట్రాంగ్, 2010, పేజీలు 205, అనువాదం: పి. సత్యవతి వెల: 150-00**

ప్రపంచ జనాభాలో దాదాపు అయిదు వంతులుగా వున్న మతం ఇస్లాం. దురదృష్టవశాత్తూ చాలామందిలో ఆ మతం గురించి అసత్య అభిప్రాయాలున్నాయి. వాటిని తొలగించేందుకూ ముహమ్మద్ ప్రవక్త జీవితం గురించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు ఒకప్పటి బ్రిటీషు రోమన్ కాథలిక్ నన్ అయిన క్యారెన్ ఆర్మ్‌స్ట్రాంగ్ సాహసంతో, నిష్పక్షపాతంగా చేసిన ప్రయత్నమే ఈ పుస్తకం.



**ఛత్రపతి సాహూ మహరాజ్, కాత్యాయని, 2007, పేజీలు 78, వెల: 60-00**

పూలే తర్వాత బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపిన నాయకుడు ఛత్రపతి సాహూ మహరాజ్ జీవిత చరిత్ర.



**ఆయుధం పట్టని యోధుడు: మార్టిన్ లూథర్ కింగ్, డా॥ ఎం.వి. రమణారెడ్డి, 2008, పేజీలు 209, వెల: 150-00**

ఒక నీగ్రోగా, ఒక మతబోధకునిగా, ఒక పౌర హక్కుల నాయకునిగా, ఒక ఉద్యమనేతగా, ఒక నోబెల పురస్కార గ్రహీతగా మార్టిన్ లూథర్‌కింగ్ జీవితాన్ని ఆయన చేసిన కృషిని, సేవలను, గొప్పదనాన్ని తెలియజేసే పుస్తకమిది.



**ఒక సెక్స్ వర్కర్ ఆత్మకథ, నళినీ జమీలా, తెలుగు అనువాదం: కాత్యాయని, పేజీలు 121, వెల: 100-00**

ఒక సెక్స్‌వర్కర్ వేదనామయ, దుర్భర జీవితానుభవాలు



**చే గెవారా, కాత్యాయని, 2006, పేజీలు 224, వెల: 150-00**

ప్రపంచ విప్లవోద్యమంలో మెరిసిన ధ్రువతార 'చే గెవారా' జీవితాన్నీ ఆయన విప్లవ స్వప్నాలనూ చిత్రించిన రచన.



**బాబాసాహెబ్ అంబేద్కర్, బి. విజయభారతి, 1982, పేజీలు 310, వెల: 150-00**

అంబేద్కర్ జీవితంపై చాలా పుస్తకాలు వచ్చినప్పటికి అంబేద్కర్ జీవితాన్ని సమగ్రంగా ఆవిష్కరించిన పుస్తకం ఇది.



**నాన్న రాజన్ తండ్రి అన్వేషణ, టి.వి. ఈచర వారియర్, 2005 అనువాదం: వనజ, పేజీలు 60, వెల: 25-00**

ఒక తండ్రి కలంలోని కన్నీళ్ళతో విషాదంగా ఆర్ద్రంగా సాగిన ఈ కథనం. క్రూరత్వం మీదా, సాహసం మీదా, సమసిపోని ఆశ మీదా చేసిన ఒక బలమైన ప్రకటన.

## ఆరోగ్యం అవగాహన



**మానసిక వైద్యుడు లేనిచోట : విక్రమ్ పటేల్, అనువాదం: డా॥ అలూరి విజయలక్ష్మి, 2016, పేజీలు: 280, వెల: 250**
మానసిక జబ్బుల చికిత్స విషయంలో చాలామంది అసౌకర్యానికి గురవుతుంటారు. మానసిక జబ్బుల చుట్టూ ఉండే కళంక భావన వాటి చికిత్సను మరింత జటిలం చేస్తోంది. నిజానికి మానసిక జబ్బులు కూడా శారీరక జబ్బుల్లాంటివే. వాటికీ చికిత్స వుంది. ఇవి కూడా పూర్తిగా నయమవుతాయి. మానసిక జబ్బులతో బాధపడే వ్యక్తులకు మంచి చికిత్సను పొందే హక్కు వుంది. మానసిక ఆరోగ్య సంరక్షణకు ఒక ఆచరణాత్మక మార్గదర్శిని వంటిదీ పుస్తకం. దీనిలో 30కి పైగా మానసిక వ్యాధుల గురించి వివరిస్తూ వాటికి అందుబాటులో ఉన్న మందులు, చికిత్సల గురించి కూడా వివరిస్తుంది.

**పిల్లల సంరక్షణ మనకు డాక్టరు అందుబాటులో లేనప్పుడు, కాసడీ టామస్, లారెన్ హ్యూయి,అనువాదం :భవాని, పేజీలు: 300, వెల:150**
పిల్లలు చక్కగా పెరిగి మంచి పౌరులుగా తయారవ్వటానికి, ఈ దిశగా ఆరోగ్య స్పృహ పెంచటానికి ఉపయోగపడే విలువైన పుస్తకం ఇది. హాస్టళ్ళు శిశు సంరక్షణ కేంద్రాలు, బ్రిడ్జి స్కూళ్లను నడుపుతున్నవారికి, ఆరోగ్య కార్యకర్తలకు, వైద్య సదుపాయాలకు దూరంగా వుంటున్న గ్రామీణ తల్లిదండ్రులకు ఈ పుస్తకం ఒక కరదీపికలా ఉపయోగపడుతుంది.



**వైద్యుడు లేని చోట, డేవిడ్ వర్నర్, 1982, పేజీలు: 450, అనువాదం: డా. ఆలూరి విజయలక్ష్మి, వెల: 300-00**
ఈ పుస్తకం ఎంతో విస్తృతమైన, సులువైన ఒక వైద్య గ్రంథం. సామాన్యుల ఆరోగ్యంపై ప్రభావం చూపే అనేక అంశాలను ఇది తడిమింది. నీళ్ళ విరేచనాలు మొదలుకుని క్షయ వ్యాధి వరకు అన్ని వ్యాధుల్ని విశ్లేషించింది. రకరకాల గృహ వైద్యాలు మొదలుకుని ఆధునిక మందుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల వరకు చర్చించిన ఈ పుస్తకం పరిశుభ్రత, పౌష్టిక ఆహారం, టీకాలు వంటి అనేక అంశాలను పరిశీలిస్తుంది.



**మూలికా వైద్యంతో ఆరోగ్యం, డా. జి. లక్ష్మణరావు, పేజీలు: 235, వెల: 250-00**
అతిప్రాచీన మూలికావైద్యం వర్తమాన అవసరాలకి ఎలా ఉపయోగించుకోవచ్చో వివరించే పుస్తకం.



**వికలాంగులైన స్త్రీలు ఆరోగ్య సంరక్షణ, రచన: జేన్ మాక్స్‌వెల్ జూలియా వాట్స్ బెల్సర్ డార్లీన దేవిడ్, తెలుగు సేత: రాణి, 2008, పేజీలు 414, వెల: 220-00**
వికలాంగ స్త్రీలకు మంచి ఆరోగ్యం చాలా అవసరం. కేవలం జబ్బుల బారిన పడకుండా ఉండటమే కాదు, మంచి ఆరోగ్యంగా ఉండటమూ ముఖ్యమే. వికలాంగురాలైన ఓ స్త్రీ – ఇతరత్రా ఆరోగ్య సమస్యలేమీ లేకపోతే శారీరకంగానూ, మానసికంగానూ మరింత ఉత్సాహంగా ఉండ గలుగుతుంది. అందుకు బాగా ఉపకరిస్తుందీ పుస్తకం.





**గుండెజబ్బులు - ప్రత్యామ్నాయ పరిష్కారాలు, డా॥ జి. లక్ష్మణరావు, 2008, పేజీలు 121, వెల: 40-00**
గుండెపోటు ఎందుకొస్తుంది, రాకుండ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రస్తుతం ఎలాంటి చికిత్స పద్ధతులు అందుబాటులో వున్నాయి. గుండెపోటు ప్రమాదం వున్నవారు ఎలాంటి ఆహార నియమాలను పాటించాలి, ఎలాంటి జీవనశైలిని అలవర్చుకోవాలి వంటి అనేక అంశాల గురించి రాసిన పుస్తకం.



**చూపులేని పిల్లలకు సహాయం, శాండీ నీమన్, నపోత జాకబ్, తెలుగు: రాణి, 2008, పేజీలు 188, వెల: 130-00**
అంధ బాలలకు ప్రేమ, సంరక్షణ, శ్రద్ధ చాలా అవసరం. వారు అభివృద్ధి చెంది ప్రగతి పథం వైపు నడిచేలా కృషిచేసినట్టయితే వారికే కాదు, వారి కుటుంబ సభ్యులకు మొత్తం సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ నేపథ్యంలో దృష్టి సమస్యలు గల పిల్లలకు కుటుంబం, సమాజం మద్దతును కూడగట్టే లక్ష్యంతో 'వైద్యుడు లేనిచోట' ప్రచురణకర్తలు ఎంతో నిబద్ధతతో రూపొందించిన పుస్తకమిది.



**వ్యసనం, మైకెల్ హార్డిమన్, 2004, పేజీలు 94, అనువాదం: ప్రభాకర్ మందార, వెల: 20-00**
వ్యసనం అంటే ఏమిటి? ఎందుకు మనిషి వాటివైపు ఆకర్షితుడౌతున్నాడు? వ్యసనాలనుండి బయటపడే మార్గాలేమిటి? చాలా మంది రకరకాల వ్యసనాలకు బానిసలే. వారిని సన్మార్గంలోకి రప్పించేందుకు ఎటువంటి కృషి లేని నిరాశామయమైన ఈ వాతావరణంలో ఆశాకిరణం ఈ పుస్తకం.



**ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో సంస్కరణలు - ఒక పరిచయం, యం. తిమ్మారెడ్డి, 2004, పేజీలు: 34, వెల: 10-00**
ఆస్పత్రులకు నిధులు కేటాయింపులు తగ్గటం, పేదలకందే వైద్య సేవల్లో నాణ్యత క్షీణించడం, మరోవైపు ప్రైవేటు ఆస్పత్రులు ధనిక వర్గానికి మాత్రమే పరిమితం కావడంతో.... ప్రజల ఆరోగ్య స్థితి ఎలా అడుగంటుతోందో వివరించే పుస్తకం.

**జబ్బుల గురించి మాట్లాడుకుందాం! (హెల్త్ సెట్) వెల:84-00**
జబ్బుల విషయంలో ప్రజలలో నెలకొని ఉన్న రకరకాల అపోహలను, భయాందోళనలను తొలగించి, వివిధ సమస్యల గురించీ అవగాహనను కలిగించడా నికి ఎంతగానో తోడ్పడుతున్న పాఠకులచే విశేష ఆదరణ పొందుతున్నాయి. ఈ చిన్న చిన్న పుస్తకాలు పలు సమస్యలను అర్థం చేసుకోవడంలో మనకు మార్గదర్శకంగా ఉపయోగపడుతాయి.

1. అల్సర్, గ్యాస్ ట్రబుల్ ........................................ 2-00
2. అధిక రక్తపోటు ........................................ 2-00
3. మధుమేహం (డయాబెటీస్) ........................................ 2-00
4. గుండెనొప్పి ........................................ 3-00
5. హిస్టరెక్టమీ (గర్భసంచి తీసేయడం) ........................................ 3-00

6. మూత్ర పిండాల వైఫల్యం (కిడ్నీ ఫెయిల్యూర్)........................................ 2-50
7. దంతాలు, చిగుళ్ళ వ్యాధులు ........................................................ 2-00
8. ప్రథమ చికిత్స ................................................................ 7-00
9. తొలి యవ్వనంలో వచ్చే శారీరక మార్పులు
కలవరపరిచే సెక్స్ సందేహాలు - సమాధానాలు .................................. 20-00
10. గవద బిళ్లలు (టాన్సిల్స్)........................................................ 2-00
11. ఆస్తమా (ఉబ్బసం) ............................................................ 2-00
12. కంటి శుక్లాల ఆపరేషన్ (కాటరాక్ట్).................................................. 2-00
13. చర్మవ్యాధులు ................................................................ 8-00
14. క్యాన్సర్.................................................................... 2-00
15. ఆరోగ్యం కోసం వ్యాయామం .......................................................... 2-00
16. మలబద్దకం, మొలలు (ఫైల్స్)........................................................ 7-00
17. ఎపిలెప్సీ (మూర్ఛ వ్యాధి, ఫిట్స్)................................................... 2-00
18. మోకాలి నొప్పి .............................................................. 3-00
19. పిల్లల్లో ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు, ఫ్లూ.............................................. 7-00
20. స్మోకింగ్ డిసీజ్ (పొగజబ్బు)...................................................... 10-00

**1. సంపూర్ణ స్వస్థతకు మూలికా వైద్యం, డాక్టర్ జి. లక్ష్మణరావు ............. వెల: 30-00**
**2. ఆధునిక కామ సూత్రం, సిద్దార్ద్ దూబే.................................... వెల: 25-00**
**3. నేటి పిల్లలకు రేపటి ముచ్చట్లు, నాకో, యునిసెఫ్............................. వెల: 40-00**
**4. వైద్య వ్యాపారం, అమర్ జెసాని ......................................... వెల: 30-00**
**5. భారతదేశంలో మందుల విషాదం, డా॥ అనంత ఫద్కే................... వెల: 25-00**
**6. ఎయిడ్స్ గురించిన అన్ని విషయాలు, ఎ. ఆగస్ట్ బర్న్స్ ................... వెల: 20-00**

## చరిత్ర అధ్యయనం



**మడి విపిన చరిత్ర బ్రజ్ రంజన్ మణి: అనువాదం: టంకశాల అశోక్, 2017, పేజీలు, 392, వెల: 250-00**

ఇది సమన్వయమైన రీతిలో విషయాలను బాగా చర్చించిన రచన, ప్రస్తుత దృక్పథంతో పూర్తిగా విభేదించే వర్గాల దృక్పథాన్ని ఆవేదనతో ఆర్ద్రతతో, లోతుగా చర్చిస్తుంది. అదే సమయంలో అది సరైన దృక్పథమని మనలను ఒప్పిస్తుంది.

**హిందువులు: ఒక ప్రత్యామ్నాయ చరిత్ర : వెండీ డోనిగర్, అనువాదం: టంకశాల అశోక్, 2016 పేజీలు: 342, వెల: 275**



ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా ఎంతో ఆసక్తిని, దేశవ్యాప్తంగా ఎంతో చర్చను రేకెత్తించిన 'ద హిందూస్: యాన్ ఆల్టర్నేటివ్ హిస్టరీ' పుస్తకానికి సరళమైన తెలుగు అనువాదం ఇది. హిందూ గ్రంథాలు, సంప్రదాయాలు ఎంత సంపద్వంతమైనవో, వాటి లోతు, వైవిధ్యత ఎంత విస్తృతంగా ఉంటుందో చర్చించే శ్రేష్ఠమైన రచన ఇది. అమెరికన్ ఇండాలజిస్ట్ అయిన వెండీ డోనిగర్ తన అపారమైన అధ్యయనంతో-జానపద, మౌఖిక, భక్తి సంప్రదాయాల నుంచి విరివిగా స్వీకరించి, హిందూ మతాన్ని మరో కోణం నుంచి పరిచయం చేశారు. అమర్త్యసేన్, హోమీ. కె.భాభా వంటి పలువురు ఆలోచనాపరుల మన్ననలు అందుకున్న రచన ఇది.





**చరిత్ర రచనపై బాలగోపాల్ : 2015, పేజీలు 231, వెల:180-00**

మానవ హక్కుల ఉద్యమకారుడిగా, మార్క్సిస్టు మేధావిగా సుప్రసిద్ధులైన బాలగోపాల్ చరిత్ర రచనా విధానంపై వివిధ సందర్భాల్లో రాసిన వ్యాసాల సంకలనమిది. చరిత్ర పరిశోధకులకే కాకుండా చరిత్ర పట్ల ఆసక్తి వున్న పాఠకులందరికీ చరిత్రను ఎలా అర్థం చేసుకోవాలి అనే విషయంలో గీటురాళ్లుగా ఉపయోగపడతాయి ఇందులోని వ్యాసాలు. ఆయన అంచనాలు ఈనాటి పరిస్థితులకు వర్తించడమే కాక నేటి సమస్యలకు పరిష్కారమార్గాలను కూడా చూపిస్తాయి.



**భారత చరిత్ర అధ్యయనానికి ఒక పరిచయం: డి.డి. కోసంబి, 2015 పేజీలు 488, వెల: 250-00**

మన దేశంలో చరిత్ర అధ్యయనానికి కొత్త దిశానిర్దేశం చేసిన విఖ్యాత చరిత్రకారుడు డి.డి. కోసంబి రాసిన 'యాన్ ఇంట్రడక్షన్ టు ద స్టడీ ఆఫ్ ఇండియన్ హిస్టరీ'కి తెలుగు అనువాదం ఈ పుస్తకం. దీన్ని ప్రముఖ రాజకీయ ఆర్థిక సామాజిక విశ్లేషకులు ఎన్. వేణుగోపాల్ అనువదించారు, నేషనల్ ట్రాన్స్‌లేషన్ మిషన్, హెచ్‌బీటీ సంయుక్తంగా ప్రచురించాయి. దాదాపు మూడువేల సంవత్సరాల భారత చరిత్ర మీద స్థూల అవగాహన ఇస్తూనే ఎన్నో సరికొత్త ప్రతిపాదనలు సూత్రీకరణలతో చరిత్ర అధ్యయనానికి కొత్త బాటలు వేసిందీ రచన.



**1948 హైదరాబాద్ పతనం, మొహమ్మద్ హైదర్, అనువాదం: అనంతు, 210 పేజీలు, వెల:100**

నిజాం ప్రభుత్వం పతనమైన తర్వాత (1948-56) జరిగిన పరిణామాలు, పోరాటం, ఘట్టాలు, మరెన్నో వాస్తవాలు చరిత్రకు ఎక్కలేదు. ఉస్మానాబాద్ కలెక్టర్‌గా పనిచేసిన మొహమ్మద్ హైదర్ కోణంలో ఆనాటి పరిస్థితులను, నాటి ఘటనల చుట్టూ పేరుకున్న ఆ మాయనూ, మబ్బుతెరలనూ తొలిగించి చూపిస్తుందీ పుస్తకం.



**భారత రాజ్యాంగం, గ్రాన్‌విల్ ఆస్టిన్, అనువాదం: ప్రభాకర్ మందార, 483 పేజీలు, వెల: 300.**

గ్రాన్‌విల్ ఆస్టిన్ భారత రాజ్యాంగ నిర్మాతల ఆదర్శాలూ, ప్రేరణలూ, దృక్పథాలను, ఇందులో కూలంకషంగా విశ్లేషించారు. ప్రత్యేకించి చరిత్ర, రాజనీతి, న్యాయశాస్త్ర విద్యార్థులకు, మేధావులకు ఈ పుస్తకం విశేషంగా ఉపయోగపడుతుంది.



**ఇండియాలో దాగిన హిందుస్థాన్: పెరి ఆండర్‌సన్, అనువాదం : ఎం. ప్రభాకర్, పేజీలు: 180, వెల: 150**

విఖ్యాత బ్రిటీషు వామపక్ష చరిత్రకారుడు పెరి ఆండర్‌సన్ రాసిన 'ఇండియన్ ఐడియాలజీ' పుస్తకానికి తెలుగు అనువాదం ఇది. స్వాతంత్రానంతరం ఆధునిక భారత నిర్మాణం ఎలా జరిగింది? స్వతంత్ర సమరంలో మతాన్ని ప్రవేశ పెట్టిందెవరు?

దేశ విభజనలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎంత? వంటి కీలక అంశాలన్నింటినీ సాధికారికంగా, కొత్త కోణం నుంచి విశ్లేషించిన రచన ఇది.



**నిజాం పాలనలో లంబాడాలు, రచయిత : భంగ్యా భుక్యా, తెలుగు అనువాదం: ఆకెళ్ళ శివప్రసాద్, 2012, పేజీలు 157, వెల: 150/-**

సుసంపన్నమైన ఒక వ్యాపార వర్గాన్ని వలసవాద పాలనా పద్ధతులు ఎలా మార్చి వేశాయో, హైదరాబాద్ రాష్ట్రంలో లంబడాలు ఏ విధంగా ఒక 'నేర జాతి'గా ముద్ర వేయబడి అణచివేతకు గురయ్యారో తెలుసుకొనేందుకు తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకం ఇది.



**ఉత్పత్తి - తెలుగు సాహిత్య వారసత్వం, కంచ ఐలయ్య, 2003, పేజీలు 40, అనువాదం: సఫ్దర్ అహ్మద్ వెల: 10-00**

తెలుగు సాహిత్యంలో మరుగున పడ్డ మహోన్నతుల గురించిన చిత్రణ ఈ చిరు పుస్తకంలో ఉంది.



**హిందూ సామ్రాజ్యవాద చరిత్ర, స్వామి ధర్మతీర్థ, 1998, పేజీలు 116, అనువాదం: కలేకూరి ప్రసాద్, వెల: 100-00**

కులవ్యవస్థకన్నా ఏ సామ్రాజ్యవాదమైనా తక్కువే. ప్రజాస్వామిక వాదులు, స్వేచ్ఛాప్రియులు, ముఖ్యంగా ఈనాటి యువతరం, కుల నిర్మూలనా ఉద్యమకారులు, బహుజనులు. తెలుసుకోవలసిన చరిత్ర ఈ పుస్తకంలో వుంది.



**మానవుడే చరిత్ర నిర్మాత, గార్డన్ ఛైల్డ్, 2003, పేజీలు 176, అనువాదం: హెచ్చార్కె, వెల: 150-00**

రాతి పనిముట్లను, అగ్నిని ఆవిష్కరించడంతో మొదలై "చక్రం" మీదుగా పయనించి గణితం, రసాయనిక శాస్త్రాలకు పునాది వేసిన మానవ సంస్కృతిని, చరిత్రను కళ్ళకు కట్టినట్లు పరిచయం చేసే పుస్తకం.



**చరితత్రలో ఏం జరిగింది, గార్డన్ ఛైల్డ్, 1985, పేజీలు 190, అనువాదం: వల్లంపాటి వెంకట సుబ్బయ్య, వెల: 150-00**

మనిషి శ్రమ నైపుణ్యం పనిముట్ల భావజాలాన్ని ఎలా సృష్టించాయో, అవి చరిత్రగతిని ఎలా మార్చాయో వివరించే పుస్తకం.



**ప్రపంచ చరిత్ర, క్రిస్ బ్రేజియర్, 2004, పేజీలు 146, అనువాదం: వి. వెంకట సుబ్బయ్య, వెల: 80-00**

మానవ పరిణామాన్ని మానవ ప్రగతిని మొత్తం ఒక్కచోట చేర్చాలని చేసిన ప్రయత్నమే ఈ ప్రపంచ చరిత్ర.



**నూరేండ్ల దళిత చరిత్ర, అడప సత్యనారాయణ, పేజీలు 145, వెల: 40-00**

గత వంద సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన దళిత ఉద్యమాల స్వరూప స్వభావాల విశ్లేషణ.





**ఆంధ్రదేశంలో సంఘ సంస్కరణోద్యమాలు, వి. రామకృష్ణ, 2003, పేజీలు 148, వెల: 80-00**

ఆంధ్రదేశంలో 19వ శతాబ్దంలో వచ్చిన రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిణామాల నేపథ్యంలో తలెత్తిన సాంఘిక సంస్కరణోద్యమాలను ఈ గ్రంథం వివరిస్తుంది.



**తిరగబడ్డ తెలంగాణ దొరలను దించాం... నిజాంను కూల్చాం, ఇనుకొండ తిరుమలి, తెలుగు: ప్రభాకర్ మందార సహవాసి, 2008, పేజీలు 266, వెల: 150-00**

తెలంగాణ ప్రజాఉద్యమ చరిత్రను వివరించే రచనలు ఎన్నో వచ్చాయి. అవన్నీ చాలా వరకూ కమ్యూనిస్టు పార్టీ దృక్పథం నుంచి, సాగిన రచనలు. వీటికి భిన్నంగా ఆ ఉద్యమంలో వీరోచితంగా పోరాడిన ప్రజలను కేంద్రంగా చేసుకుని నిజాంనూ దొరలనూ ఇద్దరినీ దించాలన్న కృతనిశ్చయంతో సాగిన అపూర్వ ప్రజా పోరాటానికి అద్దం పడుతుంది రచన.



**చరిత్ర అంటే ఏమిటి : ఇ.హెచ్.కార్, అనువాదం: వల్లంపాటి వెంకటసుబ్బయ్య, పేజీలు 132, వెల:120-00**

చరిత్ర రచన, చరిత్ర నిర్మాణం ఎలా జరుగుతోంది? అది ఎలా జరగాలన్నది సాధికారికంగా చర్చించే ప్రముఖ రచన ఇది. చరిత్రకారుడు వాస్తవాలను ఎలా ఎన్నుకుంటాడు? పాలకవర్గ భావజాలం చరిత్రకారుణ్ణి ఎలా ప్రభావితం చేస్తుంది? చరిత్ర అంటే కొందరు ప్రముఖుల జీవిత చరిత్రేనా? చరిత్రను ఎలా రాస్తారు? చరిత్ర శాస్త్రమేనా? చరిత్రను గురించిన ఇలాంటి ఇంకెన్నో ప్రశ్నలను ఈ గ్రంథం కూలంకుషంగా చర్చిస్తుంది. మన చారిత్రక చైతన్యాన్ని తట్టిలేపుతుంది.



**మనుగడ కోసం పోరాటం: హైమన్ డాఫ్, అనువాదం: అనంత్, పేజీలు :192, వెల :150-00**

దేశంలోని ఆదివాసి జీవితాల యధార్థ చిత్రణ ఈ పుస్తకం. దేశంలో 4 కోట్లకు పైగా ఉన్న ఈ ఆదివాసుల జీవితాల్లోని వెలుగు నీడలను ఇంతకన్నా ప్రతిభావంతంగా, సవివరంగా ప్రస్తావించిన పుస్తకం మరోటి అరుదనే చెప్పుకోవచ్చు. ఆదివాసీ సంక్షేమ పథక రచయితలూ, సామాజిక శాస్త్రవేత్తలూ, సామాజిక ఆసక్తి గలవారందరూ తప్పక చదవాల్సిన పుస్తకం ఇది.

1. **ప్రాచీన భారతదేశ చరిత్ర - డి.డి. కోశాంబి ................ 100-00**
2. **తరతరాల భారత చరిత్ర - రొమిలా థాపర్ ................ 150-00**
3. **ఆధునిక భారత చరిత్ర - బిపిన్ చంద్ర .................... 250-00**
4. **ఆంధ్రుల సంస్కృతి చరిత్ర - 1 - కంబంపాటి సత్యనారాయణ..... 100-00**
5. **ఆంధ్రుల సంస్కృతి చరిత్ర - 2 - కంబంపాటి సత్యనారాయణ..... 150-00**
6. **భారత చరిత్ర పరిచయ వ్యాసాలు - డి.డి. కోశాంబి ................ 70-00**
7. **భారత చరిత్రలో రైతు - ఇర్ఫాన్ హబీబ్ .................... 9-00**

## విజ్ఞాన శాస్త్రం - తత్వశాస్త్రం



**బాలగోపాల్ సైన్స్ వ్యాసాలు : 2015, పేజీలు: 35, వెల: 25/-**

మనదేశంలో వైజ్ఞానిక శాస్త్రం పురోగమించకపోవడానికి వర్ణ వ్యవస్థ ఎలా ఆటంకమైందో బాలగోపాల్ ఇందులో పలు ఉదాహరణలతో వివరించారు. మనదేశ ఆధునిక వైజ్ఞానిక సంప్రదాయం మధ్యయుగాల బ్రాహ్మణ సంప్రదాయానికి కొనసాగింపు మాత్రమే అంటారాయన. మన సైంటిస్టులలో కులం రీత్యా బ్రాహ్మణులు కానివారు కూడా ఆలోచనల రీత్యా బ్రాహ్మణులేననీ, నిజమైన సైన్సును వెతికిపట్టుకోడానికి బ్రాహ్మణ భావజాలంతోనూ, సామ్రాజ్యవాద భావజాలంతోనూ తలపడాల్సి వుంటుందనీ వివరిస్తారు.



**సమాజం-విజ్ఞానశాస్త్రం : డి.డి.కోశాంబి, అనువాదం: నాగభూషణం, సంజీవి, 39 పేజీలు, వెల: 30-00**

డి.డి. కోశాంబి సామాజిక పురోగమన క్రమంలో విజ్ఞానశాస్త్రం అభివృద్ధిని కళ్ళకు కట్టినట్లు చిత్రించిన రచన ఇది. శాస్త్రానికి సమాజానికి మధ్య ఉన్న, ఉండవలసిన బాంధవ్యాలను విశ్లేషిస్తూ ఆయన రాసిన వ్యాసాలలో ఐదింటిని ఏర్చికూర్చినదే ఈ చిరు పుస్తకం.



**అణువుల శక్తి, కొడవటిగంటి రోహిణీ ప్రసాద్, 2012, పేజీలు: 208, వెల:150-00**

అణుసిద్ధాంతం ఎప్పుడు మొదలై ఏయే రూపాలు సంతరించుకుంది? నానో టెక్నాలజీ అంటే ఏమిటి? అణుశక్తి ఎలా విడుదలవుతుంది? అణువుల అస్థిరత రేడియో ధార్మికతకు ఎలా దారితీస్తుంది? అణ్వస్త్రాలు ఎలా పనిచేస్తాయి? వాటిని ఎలా నిర్మిస్తారు? అణు రియాక్టర్ల నిర్మాణం పనితీరు ఎలా వుంటుంది? చెర్నోబిల్, ఫుకుషిమా వంటి రియాక్టర్లలో ప్రమాదాలు ఎలా జరిగాయి? అణువిద్యుత్తు గురించి భయాందోళనలు సమంజసమైనవేనా? వంటి అనేక ప్రశ్నలకు ఈ పుస్తకం సామాన్య పాఠకులకు సులువుగా అర్థమయ్యేలా సమాధానాలు చెబుతుంది.



**జీవశాస్త్ర విజ్ఞానం సమాజం, కొడవటిగంటి రోహిణీప్రసాద్, 2012 పేజీలు: 200, వెల: 100-00**

మనల్ని కలవరపెట్టే అనేక మౌలిక సమస్యలకు సులువైన సమాధానాలు ఇస్తుందిది. భౌతికవాదులూ, హేతువాదులూ అందరూ చదవాల్సిన పుస్తకం. విద్యార్థులు సైన్స్ పట్ల ఇష్టాన్ని పెంచుకుని శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడుతుంది. మన పాఠ్య పుస్తకాలు ఇలా వుంటే ఎంత బావుండేదనిపిస్తుంది. విషయం ఏదైనా చందమామ కథంత సాఫీగా సాగిపోతుంది.



**మనుషులు చేసిన దేవుళ్ళు, కొడవటిగంటి రోహిణీ ప్రసాద్, 2012, పేజీలు: 200, వెల: 150-00**

మతం అనే భావన ఎప్పుడు ఎలా పురుడు పోసుకుంది? మతానికి గల చారిత్రక, సామాజిక మానసికమైన మూలాలు ఎక్కడున్నాయి? మతాల నేపథ్యం, లాభనష్టాల గురించి విస్తృత అధ్యయనంలో వైజ్ఞానికంగా లోతుగా విశ్లేషించే రచన ఇది. స్వయంగా



శాస్త్రవేత్త, హేతువాది అయిన కొడవటిగంటి రోహిణీప్రసాద్ మనిషినీ, మతాన్నీ, ప్రకృతినీ, సమాజాన్నీ చారిత్రక పరిశోధనలను తరచి చూసి రాసిన అమూల్యమైన వైజ్ఞానిక రచన.



**విజ్ఞాన శాస్త్రం ఎలా ఎదిగింది?, ఎగొన్ లార్‌సెన్, 2003, పేజీలు 235, అనువాదం: నాగభూషణం, వెల: 90-00**

ఆది నుండి నేటి దాకా మానవుడు సాధించిన అభివృద్ధిని, అద్భుత సాంకేతిక ప్రగతిని ఒకే సంపుటంలో నింపిన అద్భుత కథనం.



**సరుకు - సంపద, లియోహ్యూబర్‌మన్, మహీధర రామ్మోహనరావు, 2004, పేజీలు 80, వెల: 20-00**

చరిత్రను ఆర్థిక సిద్ధాంతాల ద్వారానూ, ఆర్థిక సిద్ధాంతాలను చరిత్ర సాయంతోనూ వివరించే ప్రయత్నమే ఈ చిన్న పుస్తకం.



**భారత ఆర్థికాభివృద్ధి, సాంఘిక అవకాశాలు, జ్యాంద్రెజ్, అమర్త్యసేన్, 1999, పేజీలు 110, అనువాదం: మానేపల్లి, వెల: 60-00**

భారత ఆర్థికాభివృద్ధిని మూడో ప్రపంచ దేశాల అభివృద్ధితో సరిపోల్చి సమకాలీన అవసరాలకనుగుణమైన విశ్లేషణను ఈ పుస్తకంలో చేశారు.



**వ్యవసాయ సంక్షోభం, డి. నరసింహారెడ్డి, 2006, పేజీలు 44, అనువాదం: చంద్రిక, వెల: 25-00**

రైతుల ఆత్మహత్యలకు మూలాలెక్కడ? వ్యవసాయ సంక్షోభానికి కారణాలేమిటి? అనే అంశాలను సవివరంగా, సరళంగా విశ్లేషించే ప్రయత్నమే ఈ పుస్తకం.



**యాభై ఏళ్ళ వ్యవసాయం, 2008, పేజీలు 39 , వెల: 20-00**

మన వ్యవసాయం సంక్లిష్టమైన సమస్యల రంగంగా మారిపోయింది. అసలీ సమస్యల మూలాలు ఎక్కడున్నాయో గత యాభై ఏళ్ళుగా రాష్ట్ర వ్యవసాయరంగ పయనం ఏ దిశగా సాగుతోందో లోతుగా విశ్లేషించే రచన ఇది.

| | | | |
|---|---|---|---|
| 1. | విజ్ఞాన శాస్త్రం - మనిషివిస్తరణ | - జె.డి. బెర్నాల్ | 80-00 |
| 2. | ప్రకృతి - సమాజం - శాస్త్రం | - కె. కృష్ణకుమార్ | 40-00 |
| 3. | భగవద్గీత - చారిత్రక పరిణామం | - డి.డి. కోశాంబి | 20-00 |
| 4. | రామయణం - యదార్థ పరిశీలన | - పెరియార్ రామస్వామి | 20-00 |
| 5. | ఆలోచించండి | - కె. మిత్రా | 6-00 |
| 6. | ఆర్థిక సంస్కరణలు-సంక్షేమానికి అందని ప్రజలు | - కె. ఎస్. చలం | 15-00 |
| 7. | భారతీయ ఆర్థిక వ్యవస్థ (1600-1947) | - కె.యస్. గిల్ | 25-00 |
| 8. | ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా పెట్టుబడిదారీ విధానం | - హెర్రి మోగ్దాఫ్ | 2-00 |
| 9. | ప్రపంచ పేదరికం, పెట్టుబడి, సంచయనం | - సమీర్ అమీన్ | 1-00 |

## ఇతర అభివృద్ధి



**కొలిమి రవ్వలు గౌరి లంకేశ్ రచనలు: 2017, పేజీలు : 232, వెల: 150-00**

గౌరి లంకేశ్ 5 సెప్టెంబర్ 2017న హత్యకు గురయ్యారు. ఆమె ఆదర్శాలు, రచనలు మనకు వదిలేసి వెళ్ళారు. ఒక పాత్రికేయురాలిగా, సామాజిక కార్యకర్తగా గౌరి ఒక్క హిందుత్వకే కాదు అన్ని రకాల మతోన్మాదాలకు, మూఢత్వాలకు వ్యతిరేకంగా జరిగే యుద్ధంలో అగ్రగామిగా వున్నారు. కన్నడంలో ప్రముఖ రాజకీయ వార పత్రిక అయిన 'గౌరి లంకేశ్ పత్రిక' సంపాదకురాలిగా వివిధ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ సమస్యలకు సునిశిత చర్చకు వేదిక కల్పించారు. ఈ పుస్తకంలో గౌరి కన్నడంలోనూ, ఇంగ్లీషులోనూ రాసిన కీలకమైన రచనల అనువాదాలు, ఆమెను అభిమానించే వ్యక్తుల నివాళులు ఉన్నాయి.



**కార్టూన్లలో మార్క్స్: రీయుస్, అనువాదం: బాలగోపాల్, 2017, పేజీలు: 148, వెల: 100**

ఈ పుస్తకం ఒక 'డైజస్ట్'!.. మార్క్సిస్ట్ సిద్ధాంతమూ, దాని చరిత్రా: ఆర్థిక వ్యవస్థా, పెట్టుబడి, వర్గ వైరుధ్యం, వర్గ పోరాటం, సోషలిజం విషయాలను సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేట్టు విడమరచే మార్క్సిస్ట్ సిద్ధాంత సంగ్రహం దర్పణం!...



**కశ్మీర్‌పై బాలగోపాల్: వ్యాస సంకలనం, 2016, పేజీలు :140, వెల : 120-00**

హక్కుల ఉద్యమకారుడు బాలగోపాల్ కశ్మీర్ సమస్యపై లోతైన అధ్యయనం, విశ్లేషణలతో పలు సందర్భాల్లో రాసిన వ్యాసాల సంకలనం ఈ పుస్తకం. కశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కు కోసం ఎంతగానో ఆరాటపడ్డారు బాలగోపాల్ ఆ రాష్ట్రంలో ఏడెనిమిది సార్లు పర్యటించి, మూల మూలలనూ పలకరించటమే కాదు, చిక్కుముడిలా తయారైన కశ్మీర్ సమస్యను భిన్న కోణాల్లో విశ్లేషిస్తూ దీనికి మానవీయమైన పరిష్కారాన్ని ఆశించారు. 1990-2008 మధ్య ఆయన రాసిన ఈ వ్యాసాలు 'కశ్మీర్'పై కొత్త చూపును ప్రసరింపజేస్తాయి.



**నది పుట్టిన గొంతుక- బొజ్జా తారకం కవితలు : 2015, పేజీలు 94, వెల:60-00**

1975 జూన్ 26న ఇందిరాగాంధీ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఆమె విధానాలకు వ్యతిరేకులు అనుకున్న రాజకీయ నాయకులను, కార్యకర్తలను, రచయితలను అరెస్టు చేసి చెఱసాలలో నిర్బంధించారు. ఆ చీకటి రోజుల్లో బొజ్జా తారకం సంవత్సరంన్నర పాటు జైలు జీవితం గడపాల్సి వచ్చింది. ఆ నిర్బంధంలోంచి పుట్టిన కవితలే ఇవి.



**నలుపు వ్యాసాలు: బొజ్జా తారకం, 2017, పేజీలు: 284, వెల: 200-00**



**నలుపు సంపాదకీయాలు: బొజ్జా తారకం, 2017, పేజీలు:184, వెల: 120-00**

నలుపు పత్రికలో బొజ్జా తారకం ఎంతో సాహసోపేతంగా లోతైన పరిశీలనతో, ప్రత్యక్ష పోరాటానుభవంతో రాసిన సంపాదకీయాలు, వ్యాసాలు ఇవి ఆనాటి తరానికి ప్రశ్నించడం, సంఘటితమవడం, ఎదురుతిరగడంలో మార్గనిర్దేశనం చేశాయి. మతోన్మాదం, కులోన్మాదం మళ్లీ పడగవిప్పి బుసకొడుతున్న ఈ రోజుల్లో వాటి ఆవశ్యకత ఇప్పుడు మరింతగా వుంది.





**1984 ఢిల్లీ, గుజరాత్ 2002 - వ్యవస్థల వైఫల్యంపై పంచనామా : మనోజ్ మిట్ట, హెచ్.ఎస్.ఫుల్కా: అనువాదం: ప్రభాకర్ మందార, రివేరా, 2015, పేజీలు: 444, వెల: 250-00**

స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వ ప్రమేయంతో జరిగిన అత్యంత దారుణమైన మారణహోమాల వాస్తవాలను మనోజ్ మిట్టా, హెచ్.ఎస్.ఫుల్కాలు ఎంతో శ్రమించి ఈ పుస్తకంలో ఆవిష్కరించారు. రాజకీయ, న్యాయ, పోలీసు వ్యవస్థల వైఫల్యాలను తూర్పారబట్టారు. అమానుషమైన, అవమానకరమైన జాతిహత్యాకాండల్లో ఢిల్లీ ఘటన మొట్ట మొదటిది. దాని తరువాత ముంబైలో, గుజరాత్‌లో జరిగాయి. రేపు ఎక్కడ జరుగుతాయో ఎవరికి తెలుసు? న్యాయం కోసం, మానవ విలువలకోసం తపించే ప్రతిఒక్కరూ చదవాల్సిన పుస్తకం ఇది.



**ఉడకని మెతుకు : కె.ఆర్.వేణుగోపాల్, అనువాదం: రివేరా, 2015, పేజీలు:156, వెల: 80-00**

పసిబిడ్డలను, వారి తల్లులను కాపాడుకునేందుకు 1975లో కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అతిపెద్ద పథకం - సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) సైద్ధాంతికంగా, ఒక భావనగా ఎంతో గొప్పగా అనిపించినా వాస్తవంగా అమల్లోకి వచ్చే సరికి ఇదెంత అభాసుపాలు అవుతోందో లోతుగా విశ్లేషిస్తూ ప్రధానమంత్రి మాజీ కార్యదర్శి, విశ్రాంత ఐఏఎస్ అధికారి కె. ఆర్. వేణుగోపాల్ చేసిన రచన ఈ పుస్తకం. అమలులో చేసుకోవాల్సిన దిద్దుబాట్లను కూడా సూచించారు రచయిత.



**సంగీత రీతులు - లోతులు: కొడవగంటి రోహిణి ప్రసాద్, పేజీలు: 220, వెల:150-00**

కొడవటిగంటి రోహిణీ ప్రసాద్ అణువిజ్ఞాన శాస్త్రవేత్త. స్వయంగా సితార్ విద్వాంసులు, సంగీతజ్ఞులు. శాస్త్రవేత్త అయిన ఆయన అంతే నిబద్ధతతో, మమకారంతో, లోతైన అభినివేశంతో సంగీతం గురించి రాసిన వ్యాసాల సంకలనం ఇది. సినిమా పాటల నుంచి హిందుస్థానీ - కర్ణాటక శాస్త్రీయ సంగీతం వరకూ ఎన్నో అంశాలను సులభమైన పద్ధతిలో, ఆసక్తికరంగా చర్చించటం ఈ సంకలనం ప్రత్యేకత.



**మా యాత్ర, దేవులపల్లి కృష్ణమూర్తి, 2012, పేజీలు:124, వెల:60-00**

'ఊరూవాడాబతుకు' సజీవ నవలతో సాహితీలోకంలో స్థానం సంపాదించిన దేవులపల్లి కృష్ణమూర్తి - రచనని ఎక్కడ ఎలా మొదలు పెట్టాలో తెలిసిన ప్రతిభాశాలి. సృజనాత్మక ప్రతిభను తారాస్థాయిలో అభివ్యక్తం చేసిన రచన "మా యాత్ర". మానవానుభూతుల సాంద్రతను అనుభవంలోకి తీసుకువచ్చే మేలిమి గుణం ఈ రచనలో ఉంది. ఇందులోని భాషా సంవిధానం, శైలీ వైశిష్ట్యం పాఠకుల్ని ఆకర్షిస్తాయి. ఒక మంచి తెలుగు పుస్తకాన్ని చదివామన్న మధురానుభూతిని కలిగిస్తుంది.



**గౌరి-గణపతి, పురాణం సుబ్రహ్మణ్య శర్మ, పునర్ముద్రణ 2012, పేజీలు: 84, వెల: 30-00**
ఆదిమ ఆటవిక సమాజంలోని మాతృస్వామిక వ్యవస్థ, గణ వ్యవస్థ గురించి, తంత్రశాస్త్ర రహస్యాల గురించి దేవీ ప్రసాద్ ఛట్టోపాధ్యాయ రాసిన లోకాయత గ్రంథం ఆధారంగా పురాణం సుబ్రహ్మణ్య శర్మ రాసిన వ్యాసాలివి. మన సమాజ చరిత్రను సక్రమంగా అర్థం చేసుకోడానికి ఇవి తోడ్పడతాయి.



**కల్లోలలోయ, 50 ఏళ్ళకశ్మీర్, కె. బాలగోపాల్, 2007, పేజీలు: 178, వెల: 150-00**
కశ్మీర్ కోసం భారత్, పాకిస్తాన్‌లు ఎందుకు కొట్లాడుకుంటున్నాయి? కశ్మీర్ ఏ పరిస్థితుల్లో భారతదేశం భాగం అయ్యింది? భారత్ నుండి వేరుపడే లక్ష్యంతో మిలిటెంటు పోరాటం ఉధృతం కావటానికి కారణాలేంటి? ఇలాంటి అనేక ప్రశ్నలకు సమాధానం ఈ పుస్తకం.



**2009 ఎన్నికలు - ప్రాంతీయ బడుగు పార్టీలకు హెచ్చరిక, టంకశాల అశోక్, పేజీలు:85, వెల: 40-00**
వర్తమాన రాజకీయ పార్టీల ఉద్ధాన పతనాలపై వార్త దినపత్రిక సంపాదకుడు రాసిన వ్యాస సంకలనం.



**గడ్డిపరకతో విప్లవం - ప్రకృతి వ్యవసాయ విధానం, మసనోబు ఫుకుఓకా, 2001, పేజీలు 199, అనువాదం: సురేష్ సంపత్, వెల: 150-00**
ఆధునిక వ్యవసాయ విధానాన్ని సవాలు చేస్తూ పొలాన్ని దున్నకుండా, ఎరువులు, పురుగు మందులు వాడకుండా ప్రకృతి సహజంగా వ్యవసాయం చేయొచ్చన్ని నిరూపించే పుస్తకం.



**సాహిత్యంపై బాలగోపాల్, 2011, పేజీలు 360, వెల : 150-00**
మానవ హక్కుల నేతగా, సామాజిక శాస్త్రాల అధ్యయన వేత్తగా లబ్ధ ప్రతిష్ఠులైన డా॥ కె. బాలగోపాల్ (1952-2009) సాహిత్యంపై రాసిన చక్కటి వ్యాసాల సంకలనమిది. సాహిత్యానికి అర్థాన్నీ, పరమార్థాన్నీ లోతైన తాత్విక దృక్పథంతో తరచి చూసిన ఆయన సాహిత్య విమర్శలో, సాహితీరంగంలో ఇప్పటికే స్థిరపడిపోయిన ఎన్నో మౌలిక భావనలను ప్రశ్నిస్తూ విస్తారమైన అన్వేషణ సాగించారు. చెదురు మదురుగానే అయినా పుస్తక సమీక్షలు, ముందు మాటలు, వ్యాసాలు, ఇంటర్వ్యూల రూపంలో ఆయన సాహిత్య రంగంలో కొత్త చర్చలకు, ఆలోచనలకు ద్వారాలు తెరిచారు. వీటన్నింటినీ కలిపి వెలువరించిన ఈ సంకలనంలో రావిశాస్త్రి, కొడవటిగంటి, శ్రీశ్రీ వంటి శిఖర సమానులపై బాలగోపాల్ రాసిన వ్యాసాలు, కొన్ని సినిమా సమీక్షలు కూడా ఉన్నాయి.

1. ప్రముఖుడికి లేఖ - జాఁ జియోనో...................... 5-00
2. యుద్ధానికి పునాదులెక్కడ - నోమ్ చోమ్‌స్కీ.................... 30-00
3. అడవి కోసం పోరాటం - రామచంద్ర గుహా .................. 5-50
4. వేమన్న వాదం - డా॥ ఎన్. గోపి .................. 25-00



5. దేశమంటే మార్కెట్ కాదోయ్ - ఎస్. జయ ........................ 8-00
6. మోతె - ఎం. కోదండరాం, యం. లక్ష్మయ్య5-00
7. మన విశ్వ విద్యాలయాల్లోకి జ్యోతిష్యం చెదలు- కె. అశోకవర్ధన్ తదితరులు... 10-00
8. చెట్లు నాటిన మనిషి ...................................... 10-00
9. ప్రాచీన భారతంలో ఆహారపు అలవాట్లు - డి.ఎన్. ఝా ........................ 4-00
10. పాలితుల రాజకీయాలు-సాధ్యాసాధ్యాలు - పార్థాచటర్జీ ........................ 18-00
11. దక్షిణ తూర్పు పవనం - మార్కోస్........................ 18-00
12. పురుగు మందుల విషవలయం - రాబర్ట్ వాన్ డెన్ బోష్ .......... 18-00
13. దేశం కోసం - అరుందతిరాయ్ ................ 12-00
14. ప్రసార సాధనాలు పీడిత ప్రజలు - పి. సాయినాథ్ ................... 9-00
15. సంప్రదాయాలు - భ్రమలు - రొమిలా థాపర్ .................... 6-00

## పిల్లల పుస్తకాలు



**మొగ్లీ : రడ్‌యర్డ్ కిప్లింగ్, అనువాదం : ప్రభాకర్ మందార, పేజీలు:166 వెల: 100-00**
రడ్‌యర్డ్ కిప్లింగ్ 'జంగిల్ బుక్' రాసి నూటా ఇరవై ఏళ్లు గడిచాయి. అయినప్పటికీ ఈ పుస్తకం అశేష పాఠకులను ఇంకా అలరిస్తూనే వుంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక సంపుటాలుగా, చలన చిత్రాలుగా యానిమేషన్ చిత్రాలుగా, నాటకాలుగా రకరకాల రూపాల్లో ప్రజల మనసుల్లో సుస్థిరస్థానం సంపాదించుకుందీ రచన. మొగ్లీ చుట్టూ తిరిగే కొన్ని కథలను ప్రత్యేకంగా ఎంపిక చేసి ఈ తెలుగు అనువాదంలో పొందుపరచడం జరిగింది.



**చిన్నోడి ప్రయాణం, 2006, పేజీలు 40, అనువాదం: దేవరాజు మహారాజు, అనుపమ వెల: 25-00**
ఇందులో చక్కని పది కథలున్నాయి.



**బుడుంగు 2006, పేజీలు 40, అనువాదం: దేవరాజు మహారాజు, అనుపమ వెల: 25-00**
నవరత్నాల్లాంటి తొమ్మిది కథలు ఈ పుస్తకంలో ఉన్నాయి.



**అనగనగా... 2006, పేజీలు 36, అనువాదం: దేవరాజు మహారాజు, అనుపమ వెల: 25-00**
ఆధునిక యుగంలో ఆటపాటలకు, అద్భుతమైన కథలకు దూరమవుతున్న పిల్లల చెంతకు వింతల్ని, గిలిగింతల్ని మోసుకెళ్ళి వారిలో చక్కని "ఊహాశక్తిని ఉన్నత విలువల్ని పెంచడానికి ఉద్దేశించిన కథలు.

**చిల్లర దేవుళ్ళు, దాశరథి రంగాచార్య, 2002, పేజీలు 36, సంక్షిప్తీకరణ: దాశరథి వెల: 25-00**



తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన నవలలను పిల్లలు, పెద్దలు అందరూ చదివే విధంగా సంక్షిప్తీకరిస్తూ అందంగా, ఆసక్తికరంగా ముస్తాబు చేసి "మన మంచి పుస్తకాలు" సిరీస్‌గా వెలువరిస్తున్నాము. ఈ సిరీస్‌లో మొదటిది 'చిల్లర దేవుళ్ళు'.



**రథ చక్రాలు, మహీధర రామ్మోహన రావు, 2002, పేజీలు 60, సంక్షిప్తీకరణ: టి.ఎన్.వి. రమణమూర్తి వెల: 25-00**

కొన్ని పుస్తకాలు ఎంత సంక్షిప్తీకరించినప్పటికి వాటిలో గొప్ప దనం తగ్గదు. రథచక్రాలు నవల కొండంత సంక్లిష్టమైన సామాజిక వాస్తవికతను అద్దంలో చూపింది.

**మంచీ చెడూ, శారద, 2003, పేజీలు 68, సంక్షిప్తీకరణ: సహవాసి, వెల: 25-00**



'మంచీ-చెడూ' ఒక మంచి నవల. విధివంచితులు, స్వార్థపరులు, పలాయన వాదులు, పతితలు, భ్రష్టులు, దగాపడిన తమ్ముళ్ళు, చెల్లెళ్ళూ... ఇందులో పాత్రలన్నీ ఇప్పటికీ మన చుట్టూ కన్పించే సజీవమైన పాత్రలే.



**కొమురం భీం, భూపాల్, 2002, పేజీలు 50, వెల: 50-00**

అరవై సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ అడవుల్లో స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడిన గొండు వీరుడే 'కొమురం భీం' తాము కోల్పోయిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను సాధించడానికి గోండులను ఏకం చేసి నిజాం దొరలను గడగడలాడించిన ఆ ధైర్యశాలి కథే ఈ పుస్తకం.

**ప్రజల మనిషి, వట్టికోట ఆళ్వారుస్వామి, 2003, పేజీలు 37, సంక్షిప్తీకరణ: వేణుగోపాల్, వెల: 20-00**



నిజాం పాలనలో గ్రామీణ జీవితంలో ఛాందస, బ్రాహ్మణ కుటుంబం నుండి వచ్చిన ఒక పిల్లవాడు ప్రజా ఉద్యమాల భాగస్వామ్యంతో 'ప్రజల మనిషి'గా ఎలా ఎదిగాడో ఈ నవల వివరిస్తుంది.

## చట్టాలు - పౌర హక్కులు



**పేదలకు సహాయ సాధనంగా చట్టం మా అనుభవాలు, సలహా, 2004, పేజీలు 40, వెల: 3-00**

ఇవాళ చాలా మంది రాజకీయ పోరాటాలే తప్ప, పేదల, కార్మికుల అభ్యున్నతి కోసం న్యాయపరమైన, చట్టపరమైన, మార్గాలను సద్వినియోగపరిచే పనిని పెద్దగా ఎవరూ పట్టించుకోవటం లేదు. చట్టపరమైన మార్గాలు ఈ క్రింది పుస్తకాల్లో ఉన్నాయి.

**చట్టం ఏమంటోంది?, సలహా, 2004, పేజీలు 68, వెల: 10-00**



చట్టాల వివరాలను సులువుగా అందరికీ అర్థం చేయించె ఒక మంచి పుస్తకం ఇది.

**1. పోలీసులు అరెస్టు చేస్తే - బొజ్జా తారకం 70-00**



## మతం - అధ్యయనం



**గుజరాత్ 2002 జాతి హత్యాకాండ: పేజీలు :144, వెల: 100-00**

మతోన్మాద ధోరణులను నిశితంగా ఖండించి, లౌకిక విలువలు వ్యాప్తి చేసే ఉద్దేశ్యంతో నడుస్తున్న మాసపత్రిక "కమ్యూనిలిజం కంబాట్" గుజరాత్ ఘటనలపై ప్రచురించిన ప్రత్యేక సంచిక అనువాదం ఇది. గుజరాత్‌లో ఒక వర్గంపై కత్తిగట్టినట్టు సాగుతున్న మారణకాండకు, భయకంపితులను చేస్తున్న అక్కడి దారుణ పరిస్థితులకు సాక్ష్యంగా నిలిచే ఈ పుస్తకం పౌరులుగా, వ్యక్తులుగా మనలోని ప్రతి ఒక్కరి మీదున్న బాధ్యతను గుర్తు చేస్తుంది.

**మతతత్వంపై బాలగోపాల్, 2010 పేజీలు: 305, వెల: 200-00**



మతతత్వంపై ప్రత్యేకించి హిందూత్వంపై వివిధ సందర్భాలలో డా॥కె. బాలగోపాల్ రాసిన వ్యాసాల సంకలనం. మన జీవితాలపై హిందూత్వ ప్రభావాన్ని అర్థం చేసుకునేందుకు, మతతత్వంపై శాస్త్రీయ అవగాహనను పెంపొందించుకునేందుకు ఈ పుస్తకం విశేషంగా తోడ్పడుతుంది.



**మతతత్వ రాజకీయాలు, రామ్‌పునియానీ, 2003, పేజీలు 96, అనువాదం: కాత్యాయని, వెల: 10-00**

దేశంలో ముస్లిం ప్రజానీకం మీద జరుగుతున్న దాడి గుజరాత్ మారణకాండతో ఉన్మాదస్థితికి చేరుకుంది. హిందూ మతతత్వం అసలు రూపం ఏమిటో యీ పుస్తకం బట్టబయలు చేస్తుంది.

**పెరియార్ దృష్టిలో ఇస్లాం, జి. అలాయ్ సియస్, 2005, పేజీలు 40, అనువాదం: ప్రభాకర్ మందార, వెల: 20-00**



హిందూమతం అపాదించిన తరతరాల బానిసత్వాన్ని వదిలించుకునేందుకు ఇస్లాం మతంలో చేరడం మంచిదన్న పెరియార్ ప్రబోధం.



**ఇస్లాం - చారిత్రక పాత్ర, రచన: ఎం:ఎన్. రాయ్, తెలుగు అనువాదం: సుందర వర్ధన్, 2007, పేజీలు 108, వెల: 25-00**

ఈ నేపథ్యంలో ప్రపంచ మానవ చరిత్రలో ఇస్లాం పోషించిన చారిత్రాత్మక పాత్రను లోతుగా చర్చిస్తూ విఖ్యాత మానవోద్యమ కార్యకర్త ఎం.ఎన్. రాయ్ రాసిన వ్యాసం ఇది.

**1.మానవతపై దాడి** (గుజరాత్ మారణకాండపై విచారణ) **- పౌరస్పందన వేదిక.... 30-00**

**2. చరిత్ర రచనలో మతతత్వం - రొమిల్లా థాపర్ ................................. 10-00**

## తెలంగాణ - అధ్యయనం



**ఆంధ్రప్రదేశ్ రాజకీయ వ్యవస్థ - తెలంగాణ రాజకీయాలు, దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్, హ్యూగ్‌గ్రే, 2005, పేజీలు 224, అనువాదం: బి. జనార్ధన్, రామారావు తదితరులు, వెల: 80-00**

తెలంగాణ రాజకీయాలు, పంచాయతిరాజ్ వ్యవస్థ నేపథ్యంలో జరిగిన గ్రామీణ అధికార నిర్మాణం, శిష్టవర్గాల ఏర్పాటు, పరిణామాలను ఈ పుస్తకం చర్చిస్తుంది. మన రాష్ట్రంలోని అసమాన అభివృద్ధిని ప్రశ్నించిన ప్రాంతీయ గుర్తింపు ఉద్యమాలను పరిశీలిస్తుంది.



**ప్రాంతీయ అసమానతలు - ప్రత్యేక తెలంగాణ, సి.హెచ్. హనుమంతరావు, తెలుగు ఇ. రేవతి, మామిడి భరత్ భూషణ్, 2007, పేజీలు 108, వెల: 70-00**

1969 నాటి ఉద్యమం మొదలుకొని ఏ విధమైన దిద్దుబాటూ లేకుండానే గడిచిపోయిన నాలుగు దశాబ్దాలూ తెలంగాణ ప్రజల్లో వంచన భావాన్ని ఎంత గాఢంగా మిగిల్చాయో ఈ పుస్తకంలో లోతుగా విశ్లేషించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఒక్కటే పరిష్కారమని గణాంకాలతో సహా వివరించటం ఈ రచన ప్రత్యేకత.



**ఊరు వాడ బతుకు, దేవులపల్లి కృష్ణమూర్తి, పేజీలు 135, వెల: 60-00**

ఇది కేవలం ఆత్మకథ కాదు. తెలంగాణ సంస్కృతికథ. తెలంగాణా ఆచార వ్యవహారాల కథ. తెలంగాణా ఆత్మీయతానుబంధాల కథ.

## స్త్రీలోకం



**దారులేసిన అక్షరాలు : ఇరవయ్యవ శతాబ్దపు భారతీయ రచనలు : సం. ప్రొ. సూసీతారు, కె. లలిత, 2015, పేజీలు: 600, వెల: 400-00**

భారతీయ సాహిత్యాన్ని తమ విశిష్టమైన రచనలతో ఎంతో సుసంపన్నం చేసిన 73 మంది రచయిత్రుల పరిచయాలు, రచనలతో ఇంగ్లీషులో 90లలోనే వెలువడి దేశ విదేశాల్లో విస్తృతమైన ఆచరణ పొందిన 'విమెన్ రైటింగ్ ఇండియా' సంకలనం రెండో భాగానికి తెలుగు రూపం ఈ పుస్తకం. ప్రొ॥ సూసీతారు, కె. లలితల సంపాదకత్వంలో వెలువడిన ఈ సంకలనం పితృస్వామ్య శక్తులతో ఘర్షణపడుతూ కూడా అద్భుత సాహితీ సృజన చేసిన రచయిత్రుల ప్రస్థానాన్ని, వారి రచనల్లోని మేలిమి రత్నాలను గుదిగుచ్చి మన ముందుంచుతుంది.



**నా (మన) కథ, ఫ్లెవియా ఆగ్నెస్, 2004, పేజీలు 67, అనువాదం: భూజాత వెల: 20-00**

కుల, మత, వర్గ భేదం లేకుండా మహిళలు ఎదుర్కోంటున్న ఒక సమస్య కుటుంబ హింస. దాన్ని మౌనంగా భరించనక్కరలేదని... నాలుగు పదుల వయసులోనూ



జీవితాన్ని కొత్తగా ప్రారంభించవచ్చని నిరూపించిన ఓ సాధారణ మహిళ అసాధారణ కథ ఇది.



**అడవి తల్లి, సి.కె.జాను అసంపూర్తి ఆత్మకథ, భాస్కరన్, 2004, పేజీలు 20, అనువాదం: పి. సత్యవతి, వెల: 20-00**

2001 లో కేరళ సచివాలయం ముందు భూమికోసం ఏకమైన గిరిజనులు 47 రోజుల పాటు నడిపిన చారిత్రక పోరాటానికి 38 ఏండ్ల ఒక సాధారణ గిరిజన యువతి నాయకత్వం వహించింది. ఆ యువతి ఆత్మకథే ఇది.

| | | | |
|---|---|---|---|
| 1. | రెండో సగం | - సిమోన్ ద బావుఆర్ ............. | 45-00 |
| 2. | పురుషాహంకారానికి సవాల్ | - తారాబాయి షిందే ............... | 16-00 |
| 3. | జెండర్ రాజకీయాలు చర్చనీయాంశాలు | - వందనా సొనాల్కర్ ............... | 3-00 |

## విద్య - విజ్ఞాన శాస్త్రం



**అల్లరి పిల్లల్లో అద్భుత మార్పులు, ఎ.ఎస్. మకరెంకో, 2002 పేజీలు: 220, అనువాదం: రమణమూర్తి, వెల: 150-00**

రష్యాలో అల్లరి పిల్లల్లోంచి నూతన మానవుడిని ఆవిష్కరించే క్రమంలో ఎదురైన అనుభవాలే ఈ పుస్తకం. విద్యా బోధన, పిల్లల పెంపకంతో సంబంధమున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చదవవలసిన పుస్తకం.



**అమ్మానాన్నలకు, ఎ.ఎస్. మకరెంకో, 2002 పేజీలు: 200, అనువాదం: టి.యస్.వి. రమణమూర్తి, వెల: 150-00**

ఈ పుస్తకం చదువుతుంటే పిల్లల పెంపకం విషయంలో మనం చేస్తున్న తప్పులెంటో స్పష్టమవుతుంది. తల్లిదండ్రులుగా మనం ఎదుర్కునే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. మనకు అనేక విషయాలు నేర్పుతుంది.



**పిల్లల పాఠాలు - పెద్దలకు గుణపాఠాలు, ప్రొ॥ కృష్ణకుమార్, 1998, పేజీలు: 111, అనువాదం: అనంత్, వెల: 40-00**

పిల్లలకు భారంగా తయారవుతున్న మన విద్యా విధానాన్ని, పుస్తకాలు, సిలబస్, బోధనా విధానాల తీరుతెన్నుల్ని విమర్శనాత్మకంగా మన ముందుంచేందుకు చేసిన ప్రయత్నమే ఈ పుస్తకం.



**పిల్లలు, రాజ్యం, చాకిరి, చదువు, మైరన్ వైనర్, 1998, పేజీలు: 148, అనువాదం: శ్రీధర్ గాంగేయ, వెల: 35-00**

అక్షర జ్ఞానానికి నోచుకోని బాల కార్మికుల వెతలకు కారణాలను శోధించే పుస్తకం ఇది.



**పగటికల, గిజుబాయి, 1986, పేజీలు: 99, అనువాదం: పోలు శేషగిరిరావు, వెల: 80-00**

అధ్యాపకులు విద్యార్థులు, విద్యావేత్తలు, పిల్లల చదువుపట్ల ఆసక్తి వున్న ప్రతి ఒక్కరు అవస్యం చదవాల్సిన అమూల్య సంకలనం ఇది.



**రైలుబడి, టెట్సుకో కురోయనాగి, 1998, పేజీలు: 117, అనువాదం: ఈశ్వరి, ఎన్. వేణుగోపాల్ వెల: 150-00**

ప్రపంచ వ్యాప్తంగా గొప్ప సంచలనం సృష్టించిన పుస్తకం రైలుబడి.



**తల్లిదండ్రుల తలనొప్పి, గిజుబాయి, 1989 పేజీలు: 116, అనువాదం: పోలు శేషగిరి రావు వెల: 60-00**

పిల్లల్ని ఎవరైనా కంటారు కానీ వాళ్ళని సక్రమంగా పెంచడం మాత్రం కొందరికే చేతనవుతుంది.

**8. మీ పిల్లలు టీ.వీ. చూస్తారా? - నమితా ఉన్నీ కృష్ణన్, శైలజా బాజ్‌పాయ్ 60-00**

**9. పిల్లల పెంపకం - సమ్మర్ హిల్ అనుభవాలు - ఎ.ఎస్. నీల్ .................. 25-00**

| |
|---|
| పై పుస్తకాల కొరకు ఎమ్.ఓ, ఇ.ఎమ్.ఓ, డి.డి. ల ద్వారా ముందుగా ఈ క్రింద చిరునామాకు డబ్బులు పంపగలరు లేదా బ్యాంకు ఆన్‌లైన్ ద్వారా కూడా డబ్బులు పంపవచ్చు. తర్వాత ఆ పుస్తకాలను వి.పి.పి. పోస్టులో మీకు పంపడం జరుగుతుంది. |


ప్రతులకు, వివరాలకు :

**హైదరాబాద్ బుక్ ట్రస్టు**

ప్లాట్ నెం. 85, బాలాజీ నగర్, గుడిమల్కాపూర్, హైదరాబాద్ - 500 006.
ఫోన్ : 040 - 23521849, Email: hyderabadbooktrust@gmail.com
www.hyderabadbooktrust.blogspot.com




Book-Post / ***Printed Matter***

To


*From :*

**హైదరాబాద్ బుక్ ట్రస్టు**

ప్లాట్ నెం. 85, బాలాజీ నగర్, గుడిమల్కాపూర్, హైదరాబాద్ - 500 006.
ఫోన్ : 040 - 23521849, Email: hyderabadbooktrust@gmail.com
www.hyderabadbooktrust.blogspot.com